# సాంఘిక శాస్త్రం - బోధనా శాస్త్రం (ప్రాథమికోన్నత స్థాయి)

# Pedagogy of Social Sciences (Upper Primary Stage)

## అవలోకనం

సాంఘిక శాస్త్రం ఎలిమెంటరీ దశలోని సాధారణ విద్యలో ఒక ముఖ్యమైన విభాగంలో ఉంటుంది. విషయనిష్టత స్థూలంగా కాలం, ప్రాంతం మరియు సంస్థలతో సహజ మరియు సామాజిక వాతావరణంలో పరస్పర మానవ అవగాహనతో ముడిపడి ఉంటుంది. జీవశాస్త్రం మరియు భౌతిక శాస్త్రాల కన్నా భిన్నమైన శాస్త్రీయ విచారణాపద్ధతులను, వనరులను గుర్తించాల్సిన అవసరం ఉంది. సాంఘిక శాస్త్ర బోధన మానవ విలువలను అనగా స్వేచ్ఛ, నమ్మకం మరియు వైవిధ్యతల పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది. వ్యక్తిగత మరియు సామాజిక శ్రేయస్సు గురించి ప్రభావం చూపే సామాజిక సమస్యలపై విమర్శనాత్మకంగా స్పందించే సామర్థ్యాన్ని పిల్లల్లో పెంచుతుంది. ఈ సాంఘికశాస్త్రం ఇంకా సహానుభూతి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం, గౌరవం, బహుళత్వం మరియు సామరస్యం వంటి విలువలను కూడా పెంపొందిస్తాయి. సాంఘిక శాస్త్రంలోని ప్రతి విభాగం సంఘటనలు మరియు దృగ్విషయాలను అర్థం చేసుకొని విశ్లేషించడానికి, మూల్యాంకనం చేయడానికి తార్కిక, హేతుబద్ధమైన విధానాల కార్యకారక సంబంధాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి తన స్వంత పరిశోధనాపద్ధతిని కలిగి ఉంటుంది.

సాంఘిక శాస్త్రం బోధనాభ్యసన వాతావరణం, శాంతి ఆధారిత విలువలు, లింగం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు మైనారిటీలకు సంబంధించిన సమస్యలను అన్ని విభాగాలలో సమగ్రపరచటానికి ప్రయత్నిస్తుంది. జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం NCF - 2005 మరియు NFGTSS-2005 (National Focus Group Paper on Teaching of Social Sciences)లో భాగంగా సాంఘిక శాస్త్రాల బోధనా పద్ధతులలో జ్ఞానాన్వేషణకు ప్రాధాన్యతనిస్తున్నాయి.

పాఠ్యపుస్తకాలు

| క్ర.సం. | నుండి | వరకు |
|---|---|---|
| 1 | సమాచారానికి పాఠ్యపుస్తకం ఏకైక వనరు | వివిధ అంశాలను సమగ్రంగా అర్థం చేసుకోవడానికి పాఠ్యపుస్తకం నిర్దిష్ట మార్గాన్ని సూచిస్తుంది. |
| 2 | పాఠ్య పుస్తకం ఒక పరిమితమైన వనరు | పాఠ్యపుస్తకం నూతన మార్పులకు నాంది పలికే గతిశీల దస్త్రం. |
| 3 | గతానుభవాల క్రోఢీకరణలతో ఒక 'ప్రధాన స్రవంతి' | చాలా సమూహాలు మరియు ప్రాంతాల సమాచార క్రోఢీకరణ. |



SCERT TELANGANA

సాంఘిక శాస్త్రంలో బోధన ప్రక్రియల వల్ల పిల్లలు వారి అనుభవాలను తమ స్వంత భాషలో వ్యక్తీకరించడానికీ, తమ ఆలోచనలు పంచుకోవడానికి ఇతరుల ఆలోచనలను ఓపికగా వినటానికి మరియు వాస్తవ అనుభవాలను నిశితంగా అంచనా వేయటానికి ఆసక్తిని ప్రేరేపిస్తాయని అనుకొంటాం. ఈ అంశాలను పిల్లలను వారి స్వంత అనుభవాల నుండి సందర్భోచితంగా చెప్పడం ద్వారా వారి యొక్క వివిధ ప్రజ్ఞలను బహిర్గతం చేస్తారు. శిక్షకుడు జ్ఞానసముపార్జన కోసం ఒక అనుసంధానకర్తగా ఆరోగ్యకరమైన చర్చలను ప్రోత్సహించడం ద్వారా, సంవాదాలను నిర్వహించడం ద్వారా పిల్లలను వివిధ వనరుల నుండి చదివేవిధంగా ప్రేరేపించడానికి సహాయపడవచ్చు. సాంకేతికత సహాయంతో వారి సబ్జెక్టులలో వచ్చిన నూతన మార్పులను పిల్లలకు సమాచారమివ్వవచ్చు. సబ్జెక్టు బోధిస్తున్నపుడు భావనలను అర్థం చేయించడానికి విద్యార్థి యొక్క భాషలోనే బోధించడం ఉపాధ్యాయుడు ఎదుర్కొనే కొన్ని సవాళ్ళలో ఒకటిగా చెప్పవచ్చు. ఇలాంటి పరిస్థితులలో సమగ్రమైన అవగాహన మరియు స్పష్టత కోసం వివిధ రకాల బోధనాభ్యసన వనరులను లేదా ద్విభాషా / బహుభాషా విధానాన్ని కూడా ఉపయోగించవచ్చును.

## అభ్యసన లక్ష్యాలు

- దృగ్విషయాల కొనసాగింపు మరియు మార్పులను అభినందిస్తూ సాంఘికశాస్త్రాల సహసంబంధాన్ని ఔచిత్యాన్ని అవగాహన చేసుకోవడం.
- ప్రాకృతిక మరియు సామాజిక పరిసరాలతో నెలకొల్పాల్సిన అంతః సంబంధాలను మరియు సాంఘిక శాస్త్రంతో గల సంబంధాలను గుర్తించడం.
- భారతదేశ రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, జాతి ఐక్యత, సమగ్రత మరియు సామాజిక, లౌకిక, ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించడంలో ఇమిడియున్న విలువలను ప్రశంసించడం.
- సమాజంలోని వివిధ వర్గాలపై ప్రాకృతిక మరియు సామాజిక ప్రక్రియలు వాటి ప్రభావం సంభవించిన సందర్భంలో వాటిని పోల్చి వర్గీకరించడం.
- మన సంస్కృతి మరియు కళలను సుసంపన్నం చేస్తున్న భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్యం, అభివృద్ధి, వైవిధ్య కారణాలు మొ॥ విభిన్న భావనలను వివరించడం.
- ప్రాకృతిక మరియు సామాజిక విషయాలను అవగాహన చేసుకోవడంలో పలువిధానాలను వికసింపజేయాల్సిన అవసరాలను చర్చించడం.
- సమాజంలోని అట్టడుగు వర్గాలు మరియు ప్రత్యేక అవసరాలున్న పిల్లల యొక్క అవసరాలు, లింగ వివక్షత వంటి వైవిధ్యతల గురించి అవగాహన కల్పించి సున్నితత్వాన్ని పెంపొందించడం.

## సబ్జెక్ట్ పరిధి గురించి సంక్షిప్త పరిచయం

ప్రాథమికోన్నత స్థాయిలో సాంఘిక శాస్త్రం భూగోళశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం మరియు అర్థశాస్త్రం వంటి విభాగాలతో కూడి ఉంటుంది.

SCERT TELANGANA

## భౌగోళికం / భూగోళశాస్త్రం (Geography) :

భూగోళశాస్త్రం వివిధ ప్రాంతాలు మరియు దేశాలు ఒకదానిపైఒకటి ఆధారపడటాన్ని, అవగాహన చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. మాధ్యమిక స్థాయిలో పిల్లలకు భూగోళశాస్త్రాన్ని పరిచయం చేస్తారు. భూగోళం మానవులకు మరియు ఇతర జీవరాశులకు పుట్టినిల్లని, ప్రాపంచిక దృక్పథంలో విద్యార్థులు తమ ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని మరియు దేశాన్ని అవగాహన చేసుకుంటారు. సమకాలీన సమస్యలైనటువంటి ప్రపంచ ఆర్థిక వనరుల పంపిణీ, లింగ భేదాలు, అట్టడుగు వర్గాలు మరియు పర్యావరణం వంటివాటిని నిశితంగా తెలుసుకుంటారు. ప్రపంచీకరణ ప్రక్రియ కొనసాగుతున్న తీరు గురించి వారు తెలుసుకుంటారు.

## చరిత్ర (History) :

ప్రాథమికోన్నత స్థాయిలో సాంఘిక శాస్త్రంలో చరిత్ర ఒక అంశంగా పూర్వచారిత్రక కాలం నుండి ప్రస్తుత కాలం వరకు చేసే అధ్యయనం గురించి దృష్టి పెడుతుంది. 6వ తరగతి పాఠ్యపుస్తకంలోని చరిత్ర వేటాడే దశ నుండి ఆహార సేకరణ దశ, ప్రాచీన కాలంలో సామ్రాజ్యాల స్థాపన, సంస్కృతి, వారసత్వం మరియు ప్రజల జీవన స్థితిగతులను గూర్చి ఒక విస్తృత కాలాన్ని గురించి అవగాహన కల్పిస్తుంది. 7వ తరగతి పాఠ్యపుస్తకంలో మధ్యయుగకాలపు సంఘటనలు మరియు 8వ తరగతి పాఠ్యపుస్తకంలో బ్రిటీష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపన కాలం నుండి భారత దేశ స్వాతంత్ర్యానంతరం కాలం వరకు గల సాంఘిక, ఆర్థిక మరియు సాంస్కృతిక పోకడలను సూచిస్తుంది. దీని యొక్క ప్రధాన లక్ష్యమేమనగా విద్యార్థులకు ప్రతీ యుగంలోని నాగరికత, అభివృద్ధితో పాటు సంబంధిత చారిత్రక ఆధారాలను గురించి అవగాహన కల్పించుట. పై విషయాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకొనేందుకు పటాలు, కాలమానాలు (ఫ్లోచార్టులు) మరియు కేస్ స్టడీలు వంటి బోధనోపకరణాలను, వాస్తవ సంఘటనలను సృజనాత్మకంగా ఉపయోగించాలి.

## సాంఘిక మరియు రాజకీయ జీవితం :

ఈ విషయాంశం భారతీయ ప్రజాస్వామ్యం మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరును అర్థం చేసుకొనుటకు కీలక భావనలపై దృష్టి పెడుతుంది. నీరు, పారిశుద్ధ్యం, రహదారి, విద్యుత్ మొదలైన ప్రజా సౌకర్యాలను అందించడంలో ప్రభుత్వపాత్ర మరియు వాటి వనరుల లభ్యతను గుర్తిస్తూ ఆ వ్యవస్థల నిజమైన పనితీరును అవి ఏవిధంగా ప్రభావితం చేస్తుందో తెలియజేస్తుంది. సమాజంలో వివిధ విభాగాలైన రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక కారకాల మధ్య అంతర్గత సంబంధాల ప్రభావాన్ని తెల్పుతుంది. దీని యొక్క ప్రధాన లక్ష్యమేమనగా భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మరియు దాని అంగాల పనితీరు మరియు వాటి యొక్క ఆదర్శాలను గ్రహించేలా పిల్లల్ని ప్రోత్సహించడం.

## విషయ పరిధిలో తరగతి వారీగా నిర్ధిష్ట అభ్యసన ఫలితాలు - అవలోకనం :

ప్రాథమికోన్నత దశ చివరిలో సాంఘిక శాస్త్ర అభ్యసన ఫలితాలు విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యం మరియు వైఖరిని పెంపొందించి కాల, ప్రాంతాలకతీతంగా వారి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక సమస్యలపై పరిష్కారమార్గాలను గుర్తించడంలో తోడ్పడతాయి. భూమి మానవులతో పాటు ఇతర జీవులకు కూడా ఆవాస ప్రాంతమని అర్థంచేసుకుంటారు. తమ స్వంత ప్రాంతాన్ని అవగాహన చేసుకొని



SCERT TELANGANA

మిగతా ప్రాంతాలపై పరస్పరం ఏవిధంగా ఆధారపడుతున్నారో తెలుసుకుంటారు (స్థానికం నుండి ప్రపంచీకరణకు). వనరుల పరిరక్షణ మరియు ప్రాదేశిక పంపిణీని అర్థం చేసుకొంటారు. భారత చరిత్ర యొక్క వివిధ కాలాల్లోని చారిత్రక పరిణామాలను అర్థం చేసుకుంటారు. చరిత్రకారులు వివిధ వనరులను ఉపయోగించి గతం గురించి ఏలా తెలుసుకొంటారో గ్రహిస్తారు. ఒక ప్రదేశం / ప్రాంత పరిణామాలను వివరించడంలోచారిత్రక వైవిధ్యాన్ని అర్థం చేసుకొంటారు. రోజువారీ జీవితంలో భారత రాజ్యాంగం యొక్క విలువలు ఏవిధంగా పూరించబడుతున్నాయో గుర్తిస్తారు. భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థలను మరియు స్థానిక, రాష్ట్ర, కేంద్ర సంస్థల పనితీరు గురించి అవగాహన పొందుతారు. సామాజిక-ఆర్థిక వ్యవస్థలో కుటుంబం, మార్కెట్, ప్రభుత్వం వంటి సంస్థల పాత్ర విద్యార్థులకు పరిచయమవుతుంది. రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పర్యావరణాలలో సమాజంలోని వివిధ వర్గాల సహకారాన్ని గుర్తిస్తుంది. చరిత్ర, భౌగోళికం, అర్థశాస్త్రం మరియు రాజకీయ దృక్పథం నుండి విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం మరియు జీవనోపాధి వంటి విభిన్న సంఘటనలను / దృగ్విషయాలను విశ్లేషించగలుగుతారు.

## తరగతి వారీగా నిర్ధారిత అభ్యసన ఫలితాలను సాధించటానికి బోధన పద్ధతుల గురించి సంక్షిప్త వివరణ -

మీరు రూపొందించిన, సూచించిన బోధన ప్రక్రియలు భిన్న సందర్భాలలో విద్యార్థులకు వ్యక్తిగతంగా, జంటగా మరియు సమూహంగా పనిచేయటానికి అవకాశాలు కల్పిస్తుంది.

| తరగతి | సూచించిన బోధనా ప్రక్రియలు | అభ్యసనా ఫలితాలు |
|---|---|---|
| 6 | • భూమి యొక్క కదలికలను అర్థం చేసుకునేందుకు రేఖా చిత్రాలు, నమూనాలు మరియు దృశ్య-శ్రవణ సాధనాలు వినియోగించండి.<br>• ఖగోళ దృగ్విషయాన్ని అర్థం చేసుకొనుటకు తల్లిదండ్రులు/ ఉపాధ్యాయులు/ పెద్దల మార్గదర్శకత్వంలో నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు, గ్రహణాలను గమనించండి.<br>• పురాతన భారతదేశ చరిత్రను పునర్నిర్మించటానికి, చరిత్రకారులు ఎలా వ్యాఖ్యానించారో అర్థం చేసుకోడానికి, చదువడానికి, వివరించడానికి చర్చించడానికి, చిత్రాలు, పటాలు మరియు వివిధ రకాల వనరులను వినియోగించండి. | • అక్షాంశాలు మరియు రేఖాంశాలను గుర్తిస్తారు. ఉదా? ధృవాలు, భూమధ్య రేఖా, ఉష్ణమండలాలు మరియు భారతదేశ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు. మన ఇరుగుపొరుగు దేశాలను ప్రపంచ పటంపై, గ్లోబుపై గుర్తిస్తారు.<br>• సాంప్రదాయక చిహ్నాల సహాయంతో స్కేలు, దిక్కులు మరియు అంశాలతో కూడిన పటాన్ని గీస్తారు.<br>• వివిధ రకాలైన వనరులను (పురావస్తు, సాహిత్య మొ॥న) గుర్తిస్తారు మరియు చరిత్ర యొక్క పునర్నిర్మాణంలో వాటి ఉపయోగాన్ని వివరిస్తారు. |

SCERT TELANGANA

| తరగతి | సూచించిన బోధనా ప్రక్రియలు | అభ్యసనా ఫలితాలు |
|---|---|---|
| | • పటాల గురించి కృత్యాలను చేపట్టండి: ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించడం కోసం, వేట సేకరణ ప్రదేశాలు, ఆహార ఉత్పత్తి దారులు, హరప్పా నాగరికత, మహాజనపదాలు, సామ్రాజ్యాలు, బుద్ధుడు మరియు మహావీరుడి జీవితంలో జరిగిన సంఘటనకు సంబంధించిన ప్రదేశాలు. కళలు మరియు గొప్ప నిర్మాణాల ప్రదేశాలు, భారతదేశంతో సంబంధం కలిగిన విదేశాల యొక్క ప్రాంతాలు. | • భారతదేశం యొక్క అవుట్ లైన్ పటంలో ముఖ్యమైన చారిత్రక ప్రదేశాలు, ప్రాంతాలు గుర్తిస్తారు. |
| | • వైవిధ్యం, వివక్ష, ప్రభుత్వం మరియు జీవనోపాధి అనే అంశాల గురించి చర్చల్లో పాల్గొనండి.<br>• కుటుంబం, పాఠశాల, సమాజం ప్రజాసమూహాలలో ఉచితానుచిత వ్యవహారాల ఉదాహరణలను గమనించండి. | • వివిధ రకాల వివక్షతలను గుర్తించి, వివక్ష యొక్క స్వభావం మరియు మూలాలు అర్థం చేసుకుంటారు.<br>• విభిన్న రూపాల్లో సమానత్వం మరియు అసమానత్వం మధ్యగల తేడాలను ఆరోగ్యకరమైన రీతిలో వ్యవహరిస్తారు. |
| 7 | • చారిత్రక ప్రదేశాలు/ సామ్రాజ్యాలు, శీతోష్ణస్థితి ప్రాంతాలు మరియు ఇతర వనరులను గుర్తించటానికి గ్లోబు మరియు పటం మీద అన్వేషించాలి. | • పర్యావరణం యొక్క వివిధ కారకాలు మరియు వాటి మధ్య సహ సంబంధాన్ని వర్ణించగలుగుతారు. |
| | • భూఅంతర్భాగం, వివిధ రకాల నైసర్గిక స్వరూపాల నిర్మాణం, మహాసముద్రాల్లోని నీటి కదలికల గూర్చి అర్థం చేసుకునేందుకు చిత్రాలు/ మోడల్స్ / దృశ్య - శ్రవణ సాధనాలను ఉపయోగించండి. | • తమ చుట్టూ పర్యావరణ కాలుష్యానికి కారణమగు వివిధ కారకాలను విశ్లేషించి దాని నివారణ చర్యల జాబితా చేయగలరు. |
| | • పుస్తకాలు/ స్థానిక పరిస్థితులలో లభిస్తున్న వివిధ చారిత్రక ఆధారాలను గుర్తించండి. ఉదా? రాత ప్రతుల నుండి సేకరించినవి, పటాలు, సచిత్ర వర్ణనలు, పెయింటింగ్, చారిత్రక కట్టడాలు, సినిమాలు, జీవిత చరిత్రలు, టెలిసీరియల్స్, జానపద నాటకాలు మొ॥ వాటి ఆధారంగా కాలాన్ని అంచనా వేయడం. | • చరిత్ర లోని వివిధ కాలాలను అధ్యయనం చేసేందుకు ఉపయోగించిన చారిత్రక ఆధారాల ఉదాహరణలు ఇవ్వగలుగుతారు. |

SCERT TELANGANA

| తరగతి | సూచించిన బోధనా ప్రక్రియలు | అభ్యసనా ఫలితాలు |
|---|---|---|
| | • కొత్త సామ్రాజ్యాల ఆవిర్భావాల గురించి తెలుసుకోండి ఆయా కాలాలలోని ముఖ్యమైన సంఘటనలను తెలిపే ఒక కాలక్రమ పట్టికను (Time line) తయారు చేయండి.<br>• గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని బాలికల, మహిళల జీవన శైలిని గూర్చి వివరణాత్మకంగా మరియు విమర్శనాత్మకంగా మీ భావనలను వ్యక్తపరచండి.<br>• మెరుగైన సమాజం కోసం పాటుపడిన స్త్రీల గురించి మౌఖిక మరియు రాత పూర్వక ప్రదర్శనలను తయారు చేయండి. | • మధ్యయుగంలో జరిగిన కీలకమైన చారిత్రక పరిణామాలను వివరించి, వివిధ ప్రదేశాల మధ్య సహ సంబంధాన్ని గుర్తించగలుగుతారు.<br>• భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను గుర్తించగలుగుతారు.<br>• తగిన ఉదాహరణలతో వివిధ రంగాలలో స్త్రీల సహకారం గూర్చి వర్ణించ గలుగుతారు. |
| 8 | • మీ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోనూ, జిల్లాల్లో, రాష్ట్రాల్లో సాగు చేస్తున్న వివిధ వ్యవసాయ పద్ధతులను తెలుసుకుని అక్కడి రైతులతో చర్చించండి.<br>• వార్తల క్లిప్పింగులు, చిత్రాలు, వీడియోల సహాయంతో ఇతర రాష్ట్రాల్లో / దేశాల్లో అవలంబిస్తున్న వివిధ వ్యవసాయ సాగు పద్ధతుల్ని మరియు అక్కడి సహజ వనరులు లభ్యత వాటి సంరక్షణ గూర్చి తెలుసుకోండి.<br>• ఎందుకు భారతీయ పాలకుల గొడవల్లో తాను పాల్గొనడం తప్పనిసరి అని 'ఈస్ట్ ఇండియా కంపెనీ' భావించింది? – ఇలాంటి వివిధ సమస్యలు, అంశాలు, సంఘటనలపై ప్రశ్నలు రేకెత్తించండి.<br>• చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను ముఖ్యంగా వలసరాజ్యాల కేంద్రాలు మరియు భారత జాతీయ ఉద్యమానికి సంబంధించిన వాటిని సందర్శించండి.<br>• ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) యొక్క అంశాలను పరిశీలించండి.<br>• న్యాయవాదులకు న్యాయం అందించడంలో న్యాయమూర్తుల పాత్ర గురించి వివరణాత్మక మరియు విమర్శనాత్మక రచన ద్వారా వ్యక్తీకరించండి. | • అడవులలో అగ్ని ప్రమాదాలు, కొండచరియలు విరిగి పడటం, పరిశ్రమల్లో విపత్తులు మరియు వాటి ప్రమాద నివారణ చర్యలను వివరించగలరు.<br>• ముఖ్యమైన ఖనిజాలను వాటి పంపిణీని గుర్తించగలరు. ఉదా॥ ప్రపంచ మ్యాపులో బొగ్గు మరియు ఖనిజ నూనెల ఉత్పత్తి ప్రదేశాలను గుర్తిస్తారు.<br>• భారతదేశంలో ఆంగ్లేయుల ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధిపత్య శక్తిగా ఎలా మారిందో వివరిస్తారు.<br>• దేశంలోని వివిధ ప్రాంతాల్లో వలస రాజ్య వ్యవసాయ విధానాల ప్రభావాలలోని వాదాలను వివరిస్తారు. ఉదా : ఇండిగో తిరుగుబాటు.<br>• చట్టం యొక్క రూపకల్పనను వివరించ గలుగుతారు. ఉదా : గృహహింస చట్టం సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం<br>• భారతదేశ న్యాయ వ్యవస్థ పనితీరును కొన్ని కీలకమైన కేసులను ఉదహరించడం ద్వారా విశదీకరించగలుగుతారు. |

SCERT TELANGANA

## సాంఘిక శాస్త్ర బోధన నమూనాలు :

## ఇతివృతం, గ్లోబు : అక్షాంశాలు మరియు రేఖాంశాలు

## ఈ మాడ్యూల్ యొక్క రూపురేఖలు

ఈ మాడ్యూల్ 6వ తరగతిలో చర్చించిన అంశానికి సంబంధించిన అభ్యసన ఫలితంపై ఆధారపడి ఉంటుంది. ఇది విద్యార్థి కేంద్రీకృతంగా రూపొందించిన విధానంలో పరస్పర చర్చ మరియు భాగస్వామ్యం ద్వారా అక్షాంశాల, రేఖాంశాల, విషయావగాహనను నొక్కి చెప్తుంది. మాడ్యూల్ అంతటా నిరంతర అంతర్లీన మూల్యాంకనం చేపట్టారు.

## అభ్యసనా లక్ష్యాలు :

విద్యార్థులు ఈ కింది అంశాలను గుర్తించగలుగుతారు.

- అక్షాంశాలు
- రేఖాంశాలు
- అక్షాంశాల, రేఖాంశాల మధ్యగల తేడాలు
- ఉత్తర ధృవం మరియు దక్షిణ ధృవం
- భూమధ్యరేఖ
- కర్కాటక రేఖ
- మకర రేఖ
- గ్రీనిచ్ రేఖ (0 డిగ్రీల రేఖాంశం)
- అక్షాంశ, రేఖాంశాల సహాయంతో గ్లోబుపై వివిధ ప్రదేశాల గుర్తింపు
- అక్షాంశ, రేఖాంశాల ద్వారా మ్యాపు మరియు అట్లాస్ పై వివిధ ప్రదేశాల గుర్తింపు

## సబ్జెక్ట్ పరిధిలో తరగతి వారి నిర్దేశిత అభ్యసనా ఫలితాలు :

గ్లోబు భూమి యొక్క నిజమైన నమూనా, భూమి మీద ఏదైనా ప్రాంతాన్ని గుర్తించడంలో అక్షాంశాలు మరియు రేఖాంశాలతో కూడిన గ్లోబు మనకు సహాయపడుతుంది. భూమి మీది స్థలాలను గుర్తించడానికి విద్యార్థులలో ప్రాదేశిక నైపుణ్యాన్ని పెంపొందించవలసిన అవసరం ఉంది.

## అభ్యసనా ఫలితాలను సాధించడానికి దోహదపడే బోధనా పద్ధతుల గురించి సంక్షిప్త వివరణ :

విద్యార్థులు గ్లోబు మరియు ప్రపంచ పటం మీది అక్షాంశ, రేఖాంశాలను గుర్తించేందుకు వివిధ రకాల బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అవలంబించవచ్చు. గ్లోబు మరియు పటాలను ఉపయోగించే అవకాశాలను తరుచుగా విద్యార్థులకు కల్పించాలి. తరగతి గది బోధనా సమయంలో విద్యార్థులను నిమగ్నం చేయడానికి స్పర్శ ద్వారా గుర్తించగలిగే గ్లోబ్, పటం మరియు కాగితం లేదా నల్లబల్లపై అక్షాంశ రేఖాంశాల3-డి నమూనా చిత్రాలవంటివి ఉపయోగించవచ్చు.



SCERT TELANGANA

విద్యార్థులకు భావనలపై సరైన అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు స్థానిక భాషలో వివరించే ప్రయత్నాలు కూడా చేయాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి ప్రశ్నించడం,విషయాన్ని ఇతర సంబంధిత భావనలతో అనుసంధానించడంలో వారి యొక్క ప్రజ్ఞ, అలాగే విద్యార్థుల ఉత్సుకత, బోధనా – అభ్యాస ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం, సమస్యా పరిష్కార నైపుణ్యాల వంటివాటిని పరిగణలోకి తీసుకోవాలి.

*ఉపాధ్యాయులు భూమి యొక్క చిత్రాన్ని చూపించడం ద్వారా విషయాన్ని ప్రారంభించవచ్చు, విద్యార్థులు తమ పుస్తకాలలో లేదా టెలివిజన్లో అంతరిక్షం నుండి భూమి యొక్క చిత్రాన్ని చూశారా? అలాగే చిత్రంలో చూసినట్లుగా భూమి యొక్క రంగు మరియు ఆకారం గురించి ఆరా తీస్తూ వారి పరిశీలనను గమనించండి.*




***పటం 1.1 – విద్యార్థులు తరగతిలో గ్లోబును పరిశీలిస్తున్నారు.***

ఇప్పుడు, గ్లోబు భూమికి ఒక నమూనాగా వారికి పరిచయం చేయండి. విద్యార్థులను భిన్న సమూహాలుగా విభజించి ప్రతి సమూహాన్ని గ్లోబును తాకటానికి మరియు అనుభూతి చెందడానికి ప్రోత్సహించండి. భూగోళంలో వేర్వేరు ప్రదేశాలు, రేఖలు మరియు రంగులపై చేతులు పెట్టడం ద్వారా వారిలో ఆలోచనలను రేకెత్తించండి. తమ అనుభవాలను వారి మధ్య పంచుకోవాలని చెప్పండి.

క్విజ్ – కొన్ని క్విజ్ కార్డులను ఉపాధ్యాయుడు తయారు చేసుకోవాలి. ప్రతి కార్డుపై భారతదేశం / ప్రపంచంలోని ఏదైనా ప్రదేశం పేరు రాయండి. ప్రతి విద్యార్థి లక్కీడ్రా ద్వారా ఒక కార్డును తీసి గ్లోబు / ప్రపంచ పటంలో స్థలాన్ని గుర్తిస్తారు.

వారి పరిశీలనలను కాగితం మీద రాయండి.

విద్యార్థులను ఈవిధంగా అంచనా వేయండి.

- గ్లోబుపై ముఖ్యమైన విషయాలను గుర్తించేటప్పుడు విద్యార్థుల యొక్క ప్రయత్నాలు.
- వారి మధ్య సహకారం, సహానుభూతి మరియు సమాచారాన్ని పంచుకోవడం వంటి అంశాలను అంచనా వేయండి.

ఒక సమ్మిళిత విద్యా తరగతి గదిలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు భూమి యొక్క ఆకారం, అక్షాంశ, రేఖాంశాలను అర్థం చేసుకొనుటకు స్పర్శ ద్వారా గుర్తించగలిగితే గ్లోబు మరియు ఇతర సంబంధిత వస్తువులను ఏర్పాటు చేయవచ్చు.




*Fig: 1.2—Globe*

**విద్యార్థులు కింది విషయాలను చర్చించుకుంటారు.**

- గ్లోబు భూమికి ఒక నమూనా అయితే, గ్లోబు పై మీరు ఎక్కడ నివసిస్తారు? (విద్యార్థుల్లో చాలా మంది గ్లోబులోపల అని, మరికొందరు గ్లోబుయొక్క ఉపరితలం పైన నివసిస్తారని చెప్పారు)
- భూమి ఏదైనా స్టాండ్‌పై స్థిరంగా ఉంటుందా? మరియు గ్లోబు వలనే ఇరువైపులా కదులుతుందా?
- గ్లోబు ఎక్కువ భాగం నీలి రంగులో ఎందుకు ఉంటుంది?

*పై ప్రశ్నలకు సమాధానాలివ్వడంలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు తోడ్పాటును అందిస్తాడు*

మనం భూమి ఉపరితలం మీద జీవిస్తున్నామని, దాని లోపల కాదని ఉపాధ్యాయుడు స్పష్టం చేస్తాడు. ఇక్కడ రెండు బిందువులను (points) గమనించండి. ఒకటి ఉత్తరాన (పై భాగంలో) మరొకటి దక్షిణాన (దిగువ భాగంలో), ఒక సూది గ్లోబు మధ్యలో నుండి వాలుగా ఉన్న పద్ధతిలో స్థిరంగా ఉందని మీరు గమనించవచ్చు. దీనిని భూఅక్షం అంటారు. అక్షం యొక్క ముగింపు బిందువులను ఉత్తర ధృవం మరియు దక్షిణ ధృవం అంటారు. కానీ నిజమైన భూమికి ఎలాంటి సూది లేదు. ఇది దాని అక్షం చుట్టూ తిరుగుతుంది. ఈ అక్షం అనేది ఒక ఊహాజనిత రేఖ. భూమి కూడా స్థిరంగా లేదు. కుమ్మరి చక్రం తిప్పినట్లే దీనిని తిప్పవచ్చు. ఈ విధంగా గ్లోబును తూర్పు, పడమరలకు ఇరువైపులా తిప్పవచ్చు. కానీ భూమి మాత్రం పడమటి నుండి తూర్పుకు మాత్రమే తిరుగుతుంది. గ్లోబుపై భూమిని, జలాలను చూపించడానికి ఉపయోగించే వివిధ రంగులు గమనించండి.

*మనం గ్లోబుపై ఎక్కడ నివసిస్తున్నాం? వంటి ప్రశ్న వేయటం ద్వారా అభ్యాసానికి తోడ్పడండి.*

విద్యార్థులు ఈ కింది ప్రశ్నలు – వాటి సమాధానాలను పరస్పరం చర్చించుకుంటారు

- గ్లోబులో మన దేశం ఎక్కడ ఉంది?
- గ్లోబు అంత ఎక్కువగా అడ్డు మరియు నిలువు గీతల్ని ఎందుకు కలిగియుంది?
- ఈ గీతలు నేలపై కూడా గీయబడి ఉంటాయా?
- గ్లోబుపై దిక్కును ఎలా కనుగొనగలం?
- గ్లోబుపై అక్షాంశ రేఖాంశాలు ఎందుకు గీయబడి ఉంటాయి?
- ఎందుకు అక్షాంశాల కంటే రేఖాంశాలు ఎక్కువగా ఉంటాయి?

విద్యార్థులు గ్లోబు గురించి విపులంగా అన్వేషించడానికి ఉపాధ్యాయుడు వనరులను, అవకాశాలను కల్పిస్తారు. దారం / టేపు లేదా ఏదైనా ఇతర స్థానికంగా అందుబాటులోని వనరుల సహాయంతో గ్లోబుపై గల వేర్వేరు రేఖలను కొలవటానికి ఉపాధ్యాయుడు విద్యార్థులకు సహాయం చేస్తాడు.

భూమి వంటి గోళంపై ఒక బిందువు ఉన్న ప్రదేశాన్ని వివరించడం కష్టం. ఆయా ప్రదేశాల స్థానాలను తెలుసుకొనుటకు మనకు కొన్ని అంశాలు అవసరం. ఉత్తర మరియు దక్షిణ ధృవాలు రెండు ఆధార బిందువులు. గ్లోబుపై / పటాలపై గీసిన అన్ని అక్షాంశ, రేఖాంశాలు కేవలం ఊహా రేఖలే, వాస్తవానికి భూమి ఉపరితలం మీద లేవు.

### అక్షాంశం :

ఇప్పుడు మీ వేళ్ళను గ్లోబు మీద ఉత్తర ధృవం నుండి దక్షిణ ధృవం వరకు ధృవాలను కలిపే ఏదైనా రేఖ వెంబడి కదిలించండి. మీ వేళ్లు గ్లోబు మధ్యకు చేరుకున్నపుడు, భూగోళాన్ని చుట్టిన క్షితిజ సమాంతరరేఖ ఉందని మీరు చూస్తారు. దీనినే భూమధ్యరేఖ అంటారు. భూమధ్యరేఖ భూగోళాన్ని రెండుసమాన భాగాలుగా విభజిస్తుంది, అనగా ఉత్తరార్ధగోళం మరియు దక్షిణార్ధగోళం. భూమధ్య రేఖను 0 డిగ్రీల అక్షాంశం అని కూడా అంటారు. గ్లోబుపై ఇంకా ఇతర అక్షాంశాలను మీరు గమనించారా? ఈ అక్షాంశ రేఖలు మీరు భూమధ్యరేఖ నుండి ఎంత ఉత్తరం లేదా దక్షిణాన ఉన్నారో చెబుతాయి. భూమధ్యరేఖ నుండి ఉత్తరం లేదా దక్షిణం వైపు గల అక్షాంశాల పొడవులో మీకు ఏమైనా తేడా ఉందా? విద్యార్థులు గ్లోబును జాగ్రత్తగా గమనించి తమ అభిప్రాయాలను తెలియజేస్తారు. అక్షాంశం యొక్క అన్ని రేఖలు భూమధ్యరేఖ కంటే తక్కువగా ఉంటాయి. ధృవాల వద్ద 90 డిగ్రీలు ఉత్తర మరియు 90 డిగ్రీలు దక్షిణ అక్షాంశాల వద్ద అక్షాంశాలు బిందువులుగా ఉంటాయి. అక్షాంశాలను సమాంతర రేఖలు అంటారు. ఎందుకంటే అవి ఒకదాని కొకటి సమాంతరంగా ఉంటాయి కాబట్టి అక్షాంశాలు పరస్పరం ఖండించుకోవు. అన్ని రేఖలు భూమధ్య రేఖకు సమాంతరంగా ఉంటాయి. భూమధ్య రేఖ నుండి ఉత్తరం మరియు దక్షిణానానికి ఏదైనా చుక్కలతో ఉన్న రేఖను మీరు గమనించారా? ఈ చుక్కలతో ఉన్న రేఖయొక్క డిగ్రీలను చదువండి. 23.5 డిగ్రీలు ఉత్తర అక్షాంశం కర్కాటక రేఖగా మరియు 23.5 డిగ్రీలు దక్షిణ అక్షాంశం మకరరేఖగా మీరు గమనించవచ్చు. విద్యార్థులు తదనుగుణంగా కర్కటరేఖ మరియు మకరరేఖపై వేళ్ళు కదిలిస్తారు. ఈ రేఖలు వెళ్లే దేశాల పేర్లను జాబితాగా రూపొందించడానికి ఉపాధ్యాయుడు వారిని ప్రేరేపిస్తాడు.



SCERT TELANGANA

## కృత్యం-2

1. భూమధ్యరేఖకు ఉత్తరానికి మరియు దక్షిణానికి ఉన్న ప్రదేశాల పేర్లు చెప్పండి.
2. అట్లాస్ సహాయంతో అక్షాంశాల ఆధారంగా అయా ప్రదేశాలను గుర్తించండి.

### రేఖాంశాలు :

ఉత్తర - దక్షిణ దిశలో విస్తరించి రెండు ధృవాల వద్ద కలుస్తున్న రేఖలను గమనించటానికి ఉపాధ్యాయులు అభ్యాసకులను ప్రోత్సహిస్తారు. ఉత్తర మరియు దక్షిణ ధృవాలను కలిపే ఈ నిలువు వరుసలను రేఖాంశాలు అంటారు.

ఒక దారం సహాయంతో రేఖాంశము యొక్క నిడివి కొలవండి

అక్షాంశము మరియు రేఖాంశం పొడవులను సరిపోల్చండి. ఏది పొడవుగా ఉన్నది?

అక్షాంశాలవలె కాకుండా ఈ రేఖాంశ రేఖలు అన్నీ ఒకే నిడివిని కలిగియుంటాయి. ఈ రేఖాంశ రేఖలలోని ఒక రేఖను మధ్యాహ్నరేఖ (మెరిడియన్) అని కూడా పిలుస్తారు. ఒక ప్రదేశము $0^0$ (ప్రధాన మధ్యాహ్నరేఖ) రేఖాంశము నుండి తూర్పు లేదా పశ్చిమ దిశలో ఎంత దూరములో ఉన్నదో గుర్తిస్తారు. ప్రధాన మధ్యాహ్నరేఖకు ఎదురుగా $180^0$ (తూర్పు మరియు పడమర) ఉంటుంది. ఈ రేఖతోనే $360^0$ రేఖాంశాల లెక్కను పూర్తి చేస్తారు. ప్రధాన మధ్యాహ్నరేఖను అనుసరించి మిగిలిన మధ్యాహ్నరేఖలకు విలువలు ఇవ్వబడతాయి. ప్రధాన మధ్యాహ్నరేఖ $0^0$ విలువ కలిగియుంటుంది. ఇది బ్రిటన్‌లోని లండన్ సమీపంలో ఉన్న గ్రీనిచ్ గుండా వెళుతుంది. మొత్తం $360^0$ మధ్యాహ్నరేఖలుంటాయి.



*Fig: 2. Location of places in grids on the Globe and on Black board (2D)*

## కృత్యం-3

గ్లోబుపై ప్రధాన మధ్యాహ్న రేఖను కనుగొని ఆ రేఖపై ఉన్న ఏదైనా ప్రదేశం పేరు చెప్పండి

180 డిగ్రీల రేఖాంశముపై ఉన్న ప్రదేశాల పేర్లు గుర్తించండి.

విద్యార్థులు గ్లోబు మీద దేశాలను / ప్రదేశములను ఏ విధంగా గుర్తిస్తారని అడగవచ్చు. గ్లోబుపై లేదా ఇతర చదునైన ఉపరితలంపై ఉన్న ప్రదేశాలను గుర్తించటానికి గ్రిడ్ అనేది ఒక సులువైన పద్ధతి. గ్లోబుపై అడ్డ రేఖలు



SCERT TELANGANA

(అక్షాంశాలు) నిలువు రేఖలు (రేఖాంశాలు) పరస్పరము ఖండించుకొనుట గమనించవచ్చును. అవి లంబకోణములో ఖండించుకొనుట వలన గ్రిడ్లు ఏర్పడతాయి. ఎన్.సి.ఇ.ఆర్.టి వారి జియో పోర్టల్ – స్కూల్ భువన్ ఉపయోగించి ఉపగ్రహ చిత్రాలతో ప్రదేశాలను గుర్తించవచ్చు.

### కృత్యం-4 : గ్లోబు మీద ఈ డిగ్రీల వద్ద ఉన్న ప్రదేశాలను గుర్తించండి.




30 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 90 డిగ్రీల పశ్చిమ రేఖాంశం

60 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 15 డిగ్రీల తూర్పు రేఖాంశం.

### సమవయస్కుల బృందాలలో పునశ్చరణ కోసం ఈ కృత్యాన్ని ఉపయోగించవచ్చు.

### కృత్యం-5 : భారతదేశ పటం మీద ఇక్కడ చూపిన అక్షాంశ, రేఖాంశాలతో ఉన్న రాష్ట్రాలను గుర్తించుట

భారతదేశ పటం, పాఠ్యాంశ వనరు: – భూమి – మన నివాసం – 6వ తరగతి.

ఉపాధ్యాయులు ఇస్రో వారు రూపొందించిన 'భువన్' అనే మొబైల్ యాప్ ఉపయోగించి తమ పరిసర ప్రాంతాలను చూపవచ్చు.

### అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా రాష్ట్రాలను గుర్తించుట.

15 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 80 డిగ్రీల తూర్పు రేఖాంశం.......

24 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 72 డిగ్రీల తూర్పు రేఖాంశం........

విద్యార్థులు తమ యొక్క కృత్య పత్రాలను పరస్పరం మార్చుకొని మూల్యాంకనం చేసుకోవచ్చు.



SCERT TELANGANA

| విషయం | ర్యాంకు |
|---|---|
| డిగ్రీలను చదువగలుగుట | 1. అక్షాంశం<br>2. రేఖాంశం<br>3. అక్షాంశాలు మరియు రేఖాంశాలు |
| గ్లోబుపై అక్షాంశాలు మరియు రేఖాంశాలను గుర్తించుట | 1. కర్కట రేఖ ఉత్తర అక్షాంశం 23.5 డిగ్రీలు<br>2. మకర రేఖ దక్షిణ అక్షాంశం 23.5 డిగ్రీలు |
| ప్రదేశములను గుర్తించుట | 15 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 80 డిగ్రీల తూర్పు రేఖాంశం ........<br>24 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 72 డిగ్రీల తూర్పు రేఖాంశం ........<br>సమాధానములను సరి చూడడం |

ఉపాధ్యాయులు విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలను పోర్టుఫోలియోలో నమోదు చేస్తారు. వారి యొక్క ప్రగతిని పరిశీలిస్తారు.

## మదింపు శీర్షికలు (Rubrics for Assessment)

| మూల్యాంకనం | సహాయం అవసరం | ఇంకా బాగా చేయటకు సామర్థ్యం కలిగి ఉండడం | ఇతరులకు సహాయం, మార్గదర్శకత్వం చేయగలగడం |
|---|---|---|---|
| గుర్తించండి : గ్లోబు మీద అక్షాంశములు రేఖాశములను గుర్తించుట సంబంధిత పదజాలమును గుర్తు పట్టుట | పేర్లను జ్ఞప్తికి తెచ్చుకో లేకపోవడం | సులభంగా పేర్లను గుర్తు చేసుకొనుట | పేర్లను పునఃశ్చరణ చేసుకొని వాటిని అదేరకమయిన బొమ్మలతో అట్లాస్ మరియు మ్యాప్‌తో అనుసంధానించుట. |
| అవగాహన : అక్షాంశము, రేఖాంశాల ఉపయోగం, అవగాహన, వివరణ | అక్షాంశ, రేఖాంశాల డిగ్రీలను చదువలేకపోవుట | అక్షాంశాలు, రేఖాంశాల డిగ్రీలను గుర్తించుట, కాని దిక్కులు అనుసంధానము చేయలేకపోవచ్చు. | అక్షాంశాలు, రేఖాంశాలు దిక్కులు చదువగలగడం ముఖ్యమైన అక్షాంశాలు, రేఖాంశాల గురించి తెలుసుకొనుట. |
| వినియోగం : గ్లోబుపై అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా ప్రదేశాలను గుర్తించుట. | అక్షాంశ, రేఖాంశాల ద్వారా ప్రదేశాలను గుర్తించలేకపోవడం | కొద్దిగా శ్రమతో అక్షాంశ, రేఖాంశాలపై ప్రదేశాలను గుర్తించగలగడం | అక్షాంశ, రేఖాంశాలపై ప్రదేశాలను గుర్తించుట, ప్రధాన అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తించడం. |

SCERT TELANGANA

| మూల్యాంకనం | సహాయం అవసరం | ఇంకా బాగా చేయటకు సామర్థ్యం కలిగి ఉండడం | ఇతరులకు సహాయం, మార్గదర్శకత్వం చేయగలగడం |
|---|---|---|---|
| సహకారము : చురుకైన భాగస్వామ్యం, సహానుభూతులను జట్టులోని అందరు సభ్యులతో కల్గియుండుట | భాగస్వామ్యం కాలేకపోవడం | కేవలం సమూహంలో కొద్ది మందితోనే పరస్పర అనుసంధాం కలిగి ఉండటం. | గ్రూపులోని అందరితో పరస్పర అనుసంధానము కలిగి ఇతరులకు సహయముచేయుటలో చొరవ చూపడం. |

## చరిత్ర :

### ఇతివృత్త వనరులు

**పరిచయం :**

సాంఘిక శాస్త్ర పరిధిని అభ్యాసకులు లోతుగా అర్థం చేసుకోవడమనేది విషయాధార వనరుల మీద ఆధారపడి ఉంటుంది. ఆధారాలు ప్రధానంగా ప్రాథమిక ఆధారాలు మరియు ద్వితీయ ఆధారాలుగా ఉంటాయి. ఈ ఆధారాలు వివిధ సమయాల్లో మానవుడు ప్రకృతి పరంగా, వ్యక్తిగతంగా మరియు సామాజికంగా పరస్పరం నెలకొల్పిన సంబంధాల గురించి లోతైన అధ్యయనానికి తోడ్పాటునందిస్తాయి. ఆధారాలు బహుళంగా కలవు. అయితే ఎంచుకొన్న ఇతివృత్తం ప్రకారం వాటిని గుర్తించడం ముఖ్యం. తద్వారా అభ్యాసకులు అంశం గురించి సమగ్ర వీక్షణను పొందుతారు. మీరు అభ్యాసకులను, వనరులను నిశితంగా పరిశీలించే విధంగా ప్రోత్సహిస్తే తద్వారా వారు వారి స్వంత ముగింపును ఇవ్వగలుగుతారు. మీరు వారికి సహాయం చేయడం ద్వారా గతంలోని వివిధ సంఘటనలను అన్వేషిస్తూ వారు ప్రయాణాన్ని కొనసాగేటట్లు చేయవచ్చును.

విషయాంశాలకతీతంగా కాలం, ప్రదేశం, సంస్థలకు గల పరస్పర అంతఃస్సంబంధాలను గుర్తించగలుగుతారు. వారు విషయాలను కొనసాగించుటను మరియు మార్పును అవగాహన చేసుకోవడంలో ప్రేరణ పొందుతారు. వనరులను బొమ్మల ద్వారా కూడా సూచించవచ్చు.




SCERT TELANGANA

బోధనా ప్రక్రియలు : వనరుల నేపథ్యాన్ని గురించి చర్చిస్తున్నప్పుడు తరగతి బోధనాభ్యసన ప్రక్రియల్లో భాగస్వాములయ్యేలా, ఆనందదాయకంగా అభ్యాసకునికి ప్రేరణ కలిగించే విధంగా అనుసంధానించడం ద్వారా ఉత్తేజపరచవచ్చు. మీరు పిల్లలతో నిరంతరం మాట్లాడుతూ విద్యార్థులను సమూహాలుగా, జతలుగా మరిన్ని కృత్యాలలో పాల్గొనేవిధంగా చేయవచ్చు, నిశితంగా చర్చించేవిధంగా చేయవచ్చు. వారు స్వంతంగా వ్యాఖ్యానాలు చేయడానికి, ప్రశ్నలు లేవనెత్తడానికి మరియు సమాచారాన్ని జతచేయడానికి ప్రేరేపించవచ్చు. మీరు పిల్లలను మ్యూజియం, పురావస్తు పరిశోధనా కేంద్రాల సందర్శన కోసం తీసుకొని వెళ్ళవచ్చు లేదా తమ పరిసరాలలోని ఒక మంచి ఆదర్శవ్యక్తిని ఇంటర్వ్యూ చేయమనవచ్చు. ముఖ్యంగా భారతదేశ స్వతంత్ర పోరాటం మరియు విభజనకు సంబంధించిన సమాచారాన్ని పొందే సందర్భములో ఈ విధమైన ఇంటర్వ్యూలు బాగా ఉపయోగపడతాయి. ఈ కృత్యాలను నిర్వహించేటపుడు ప్రత్యేక అవసరాలు కల విద్యార్థులను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అటువంటి సందర్భాలలో స్పర్శించే మ్యాపులను, బొమ్మలను, మాట్లాడే పుస్తకాలను, దృశ్య, శ్రవణ సామాగ్రిని, బ్రెయిలీ లిపి చార్జులను వనరులుగా ఉపయోగించుకోవచ్చు.

***ఆశించిన అభ్యసన ఫలితాలు :***

***అభ్యాసకులు :***

1. వివిధ రకాల చారిత్రక మరియు పురావస్తు వనరులను గుర్తిస్తారు.
2. వనరులను వారి స్వంత భాషలో అర్థం చేసుకోమని చెప్పగలరు.
3. ఉపయోగించిన వనరులను మూల్యాంకనం చేయగలరు.
4. పరిపూర్ణ అవగాహన కోసం వివిధ వనరులను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తారు.

***వనరుల రకాలు :***

***సాహిత్య వనరులు :***

సాహిత్య వనరులు రూపొందించటానికి ముందుగా పేపర్ అనేది ఆలోచనలను రాయడానికి ముఖ్య అవసరమని చర్చించుటకు ప్రోత్సహించవచ్చు. పేపరు లేని కాలంలో ప్రజలు చెట్టు బెరడును, తాటి ఆకులను రాయుటకు ఉయోగించేవారు అని విద్యార్థులకు తెలియచేయాలి. మన చారిత్రక సంఘటనలు చాలా మటుకు దేవాలయాల్లో రాతరూపములో (శాసనాలుగా) నిక్షిప్తం చేయబడినాయి. మఠాలలో, మ్యూజియాలలో కొన్ని కుటుంబాల వ్యక్తిగత సేకరణలుగా చారిత్రక గ్రంథాలు ఉన్నాయి, ఇవి ప్రధానంగా మూఢ విశ్వాసాలు, రాజుల పరిపాలనా విషయాలు, శాస్త్రాలు, విద్య మున్నగు విషయాలతో జతపడియున్నాయి. అవి సంస్కృతం, ప్రాకృతం, తమిళం మరియు ఇతర ప్రాంతీయ భాషల్లో రాసి ఉన్నాయి.



**Our Pasts–I* : textbook in history for class VI,(2017), NCERT, p. 4

SCERT TELANGANA

ఈ కృత్యాలను వ్యక్తిగతంగా, జతలుగా, సమూహాలుగా కూడా నిర్వహించవచ్చు.

1. మీరు రాత ప్రతిని చూశారా?
2. మీరు దానిని ఎక్కడ చూశారు?
3. దాని కోసం ఉపయోగించిన పదార్థం ఏమిటి?
4. రాయటానికి ఇతరులు ఉపయోగించిన పదార్థాలను పేర్కొనండి.
5. మీ ఆలోచనలు రాయడానికి మీరు ఇప్పుడు ఏ పదార్థాన్ని ఉపయోగిస్తున్నారు?
6. రాయడానికి ఉపయోగించే పదార్థాలలో మార్పు యొక్క స్థాయిని చూపించే కాలక్రమసూచికను రూపొందించండి.

లోహాల పరిజ్ఞానం మానవులకు తెలిసినప్పటి నుండి, క్రమంగా వివిధ రకాలయిన సాహిత్య రచనలను రాగి, కాంస్యం వంటి లోహాల మీద రాసేవారు తరువాత పేపర్‌ను వాడటం జరిగింది. సాహిత్య రచనలు వివిధ రకాలుగా ఉంటాయి. అవి మతపరమైన గ్రంథాలు, పరిపాలనా పత్రాలు, విద్యా సంబంధిత, ఇతర విషయాలు వీటన్నింటిని కూడా వేరు వేరు కాలల్లో రాశారు. రాసిన గ్రంథాలు విభిన్న భాషలలో ఉన్నాయి. వివిధ రకాల సాహిత్య శైలితో ఉన్నాయి. కొన్ని గద్య, పద్య కవితలు, కథలు, సంభాషణలు మొదలగునవి. మీరు విద్యార్థులకు వాటిని గురించి వివరించాలి. మన ప్రఖ్యాతిగాంచిన కొన్ని న్యాయ పుస్తకాలు, ధర్మసూత్రాలు, స్మృతులలో రాజుల విధులు, పరిపాలకుల విధులు, ప్రజల విధుల గురించి వివరించారు. వారు ఆస్తుల విషయంలో కూడా ఈ పత్రాలు నిర్వహించేవారు. భూతగాథలు మరియు నేర సంబంధిత విషయాలను పరిష్కరించుకోవటానికి కూడా సూచించారు.

పరిపాలన యొక్క పరిధిలో కౌటిల్యుని అర్థశాస్త్రం ఒక ప్రఖ్యాత రచనగా పరిగణిస్తారు. అదే విధంగా వైద్య రంగంలో చరకుడు రాసిన చరక సంహిత, సుశ్రుతుడి సంహితలలో సవివరంగా శస్త్ర చికిత్స పద్ధతులను గురించి వివరించారు. పరిశోధనల్లో అవసరాలకోసం ఈ ఉదాహరణల ఉపయోగించుకోవచ్చు. బోధనాభ్యాసన ప్రక్రియల్లో మీరు పాఠ్య పుస్తకం నుండి ఏదైనా ఇతివృత్తాన్ని చర్చించవచ్చు. ఇప్పటికే ఉన్న గ్రంథాలు దాని గురించి ప్రస్తావిస్తే అన్వేషించటానికి ప్రయత్నించవచ్చు. వీటిలో స్త్రీ, పురుషులు రచించిన సాహిత్య వనరులను చేర్చవచ్చు. భక్తి ఉద్యమాన్ని బోధించేటప్పుడు మహిళల రచనలలో ఆండాళ్ రచనలను గురించి చర్చించవచ్చు. ఆమె తిరుప్పావై, నాచియర్ తిరుమంజిలను రచించారు. ఈ రచనలు తమిళ భాషలోఉండి ముఖ్యంగా మోక్షానికి భక్తియే మార్గం అనే ధోరణిలో సాగినవి. అదే విధంగా మీరాబాయి రచించిన పదావళి కూడా భక్తి మీద దృష్టి పెడుతుంది. ఈ రెండు రచనలు వారు నివసించిన మరియు స్వరపరచిన సమాజాన్ని చిత్రీకరిస్తాయి. ఈ సాధువుల పద్య రచనలు ప్రాంతీయ భాషల్లో మరియు ఆయా భాషల సాహిత్య విలువలను పెంపొందించుటలో, మన కళలను, సంస్కృతిని అభివృద్ధి చేయటలో ఎంతగానో ఉపయోగపడినవి.

ఉత్తర మరియు దక్షిణ భారతదేశంలోని అనేక దేవాలయాలు మహిళా సన్యాసినిలకు అంకితం ఇచ్చారు. మహిళలు, పురుషులు మరియు మునులు వాడిన సంగీతవాద్య పరికరాలు ఈ నాటికి సంగీత సమాజంలో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

SCERT TELANGANA

మహిళల పాత్ర కూడ గొప్పదని చెప్పడానికి తమిళ ఇతిహాసం అయిన శిలప్పాధికారం వంటి ముఖ్య రచనలను వనరులుగా తీసుకుంటారు. ఉపనిషత్తులు వంటి గొప్ప తాత్విక గ్రంథాలు, గార్గి వంటి మహిళా ఆలోచనపరులను ప్రస్తావించాయి. ఆమె గొప్ప పండితురాలు, రాజ న్యాయస్థానాలలో జరిగిన చర్చలలో పాల్గొన్నది. సాహిత్య రచనలలో పాలకుల జీవిత చరిత్రలు కూడా ఉన్నాయి. బాణుడు "హర్ష చరిత్ర", బిల్హనుడు "విక్రమాదిత్య", కల్హణుడు "రాజతరంగిణి"తో కాశ్మీర చరిత్రకు సంబంధించిన కథనం, చాంద్ బర్దాయ్ "పృథ్వీరాజ్ చరిత్ర" రాసారు. పురాతన భారతదేశ సామ్రాజ్యాలను చర్చిస్తున్నప్పుడు మీరు ఈ జాబితాలో ఇంకా చాలా మందిని చేర్చవచ్చు. మన గతం యొక్క సమగ్ర చిత్రాన్ని పొందడానికి పురావస్తు శాస్త్రం వంటి ఇతర వనరులతో పాటు సాహిత్య రచనలను ఉపయోగించాలని మీరు అభ్యాసకులకు చెప్పవచ్చు.

మిశ్రమ సమూహాలలో చేయవలసిన కృత్యాలు

| క్ర.సం. | రచయితలు | రచన | ఏ కాలానికి చెందినవారు |
|---|---|---|---|
| | | | |

**భారత ఉపఖండాన్ని ఎప్పటికప్పుడు సందర్శించిన వ్యక్తులు:**

భారత ఉపఖండాన్ని కొంత మంది వ్యక్తులు క్రమంగా సందర్శిస్తూ వచ్చారు. వారి సందర్శనా ఉద్దేశ్యం వైవిధ్యమైనది, కొంతమంది ప్రయాణికులుగా, కొంతమంది తక్షశిల మరియు నలంద వంటి ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో చేరుటకు, కొంతమంది బౌద్ధమతం గురించి మరింత తెలుసుకోవడానికి బౌద్ధ యాత్రికులుగాను వచ్చారు. వారు, వారి రచనలలో వాటి గురించి గొప్పగా ఉటంకించారు. మన దేశాన్ని సందర్శించిన వారందరూ మన సంస్కృతి, వారసత్వం, విద్యా వ్యవస్థలు, మతం మరియు సమాజం గురించి మరియు పాలకులు గురించి చాలా గొప్పగా చెప్పారు. వారి రచనలు మన గత చరిత్ర గురించి తెలుసుకోవడానికి గొప్ప వనరులు. బోధన అభ్యసన ప్రక్రియల్లో, ప్రయాణికులు సేకరించిన విషయాలను ఇతర వనరులతో పాటు ఉపయోగించాల్సి ఉంటుందని మీరు అభ్యాసకులకు వివరించవచ్చు. వారి రచనలలో వారు సమాజాన్ని వారికి అర్థమయ్యే తరహాలో లేదా సొంత దృక్కోణంతో వివరించారు. అందువల్ల వారి రచనలు ఎల్లప్పుడూ ఆధారపడాల్సిన పూర్తి ప్రామాణికమైన సమాచారంగా ఉండకపోవచ్చు. చంద్రగుప్త మౌర్య సభలో ఉండి ప్రసిద్ధ 'ఇండికా'ను రాసిన గ్రీకు రాయబారి మెగస్తనీస్‌ను ఉదహరించవచ్చు. ఈ పుస్తకం పోయినప్పటికీ, దాని యొక్క సారాంశాలు ఇతర గ్రీకు రచయితల రచనలలో కనిపిస్తాయి. ఈ రచనలు మౌర్యుల కాలం గురించి దృష్టి సారించడమే కాకుండా అలెగ్జాండర్ దండయాత్ర గురించి కూడా ప్రస్తావించాయి. చాలా మంది చైనా యాత్రికులు మన దేశాన్ని సందర్శించారు. 1600 సంవత్సరాల క్రితం గుప్తుల కాలంలో చైనా యాత్రికుడైన ఫాహియాన్ భారతదేశాన్ని సందర్శించారు. మరొక చైనా యాత్రికుడైన హుయన్‌త్సాంగ్ హర్షవర్ధన్ కోర్టులో చాలా సమయం గడిపాడు. అతను అనేక సంస్కృత రచనలను చైనా భాషలోకి అనువదించాడు. అతను నలందాలో చదువుకున్నాడు, తన అనుభవాలను రాసాడు. చాలా కాలం తరువాత భారతదేశాన్ని సందర్శించిన మరో యాత్రికుడు అల్‌బెరూని / అతని ప్రసిద్ధ "కితాబ్ – ఉల్ – హింద్"లో ప్రజలు మరియు సమాజం గురించి ఉపయోగకరమైన వర్ణనలో ఉన్నాయి. చర్చలో ఉన్న ప్రధానాంశం ప్రకారం మీరు మరిన్ని ఉదాహరణలు ఇవ్వవచ్చు. వారు అనుసరించిన మార్గం మరియు వారు సందర్శించిన ముఖ్యమైన ప్రదేశాలను సూచించే (మ్యాప్‌ను) పటాన్ని కూడా మీరు చూపవచ్చు. సాధారణ ప్రజలు

SCERT TELANGANA

కూడా వివిధ రకాల సాహిత్య రూపాలను వెలువరించారు. వాటి గురించి మీరు జాతక కథలు మరియు పంచతంత్ర కథలు నుండి చదువుకోవచ్చు. జాతక కథలను తరచూ స్థూపాల గోడలపై మరియు అజంతా పెయింటింగ్‌లో చూపారు. తద్వారా మన కాలంలోని కళలకు మరియు సంస్కృతికి దోహదం చేస్తాయి. ఈ కథలు జంతువులు, పురుషులు, మహిళలు మొదలైన వివిధ పాత్రల గురించి కేంద్రీకృతమై ఉన్నాయి.

### జతలు మరియు సమూహాలలో నిర్వహించగల కృత్యం

### (Activity that can be conducted in pairs and groups)

| భరత ఖండాన్ని వివిధ హోదాలలో సందర్శిస్తున్న వ్యక్తులు | సందర్శించిన కాలం | వర్ణనలు | వారి వర్ణనలోని (account) ముఖ్యమైన అంశాలు (highlighted) |
|---|---|---|---|
| | | | |
| | | | |

### ద్రవ్య అధ్యయన శాస్త్రం :

న్యూమిస్మాటిక్ అనగా కాగితపు డబ్బు మరియు నాణెముల యొక్క అధ్యయనం. ఇది ప్రజల యొక్క ఆర్థిక స్థితిని మరియు ప్రజల శ్రేయస్సును వెలుగులోకి తెస్తుంది. పెద్ద ఎత్తున చేపట్టిన విలువైన నాణాల ప్రసరణ ఆర్థిక పరిస్థితి అనుకూలతను ప్రతిబింబిస్తుంది. మన చారిత్రక కాలంలో ఉపయోగించిన నాణేలు బంగారం, వెండి, రాగి, సీసం వంటి విలువైన లోహాలతో తయారు చేసినవి. ఆ తరువాత కాగితాన్ని కరెన్సీగా ఉపయోగించారు. మొట్టమొదట ఉపయోగించిన రంధ్రంతో ఉన్న నాణేలు కొంతకాలం దీర్ఘచతురస్రాకారంగాను కొంత కాలం చదరపు లేదా గుండ్రని ఆకారంలో ఉండేవి. ఆ తరువాత చాలా నాణేలు పాలక రాజవంశాలచే జారీ చేసినవి. అందువల్ల చాలా నాణేల మీద పాలకుల పేర్లను చెక్కారు. గుప్తులు మరియు కుషాణ రాజుల కాలపు లేదా ఆ తరువాత కాలపు నాణేలను మీరు మ్యూజియాలలో చూడవచ్చు.

అభ్యాసకులతో మీరు పంచుకోదలచిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు –





Punch-marked Coin





Silver Coin bearing the name of Queen Nur Jahan

*Our Pasts –I: textbook in history for class VI,(2017), NCERT, pp. 86, 92*
*Our Pasts –II: textbook in history for class VII,(2019), NCERT, p. 54*

SCERT TELANGANA

జహంగీర్ వెండి నాణెలకు ఒక వైపున తన బిరుదును మరొకవైపు రాణి నూర్జహాన్ పేరిట ఉన్న శాసనాన్ని చెక్కించడం దీనికి ఉదహరించవచ్చును. కొన్ని నాణేలు మత మరియు పురాణ చిహ్నాలు కలిగి ఉన్నాయి.

కింది కృత్యాన్ని నిర్వహించడం ద్వారా మీరు అంశాలను కొనసాగించవచ్చు.

### సమూహాలలో మరియు జతలుగా చేయవలసిన కృత్యం

**ప్రస్తుతం ఉపయోగిస్తున్నటువంటి కొన్ని నాణేలను విద్యార్థులకు చూపించండి. ఆ తర్వాత**

1. నాణెం మీద రాసిన వాటిని చదువమని వారిని అడగండి
2. ఏ చిహ్నాన్ని వాడారు? / ఉపయోగించారు?
3. ఏ దృశ్యాలు (విజువల్స్) ప్రాముఖ్యతను ప్రదర్శిస్తున్నాయి.
4. ఏ లోహాన్ని ఉపయోగించారు?
5. స్మారక నాణేలు అంటే ఏమిటి?
6. స్మారక నాణేం ఎవరి పేరు మీద జారీ చేయబడిందో, ఏ వ్యక్తినైనను వారు గుర్తుకు తెచ్చుకోగలరా?

**శాసనాలు :**

శాసనాల అధ్యయనాన్ని 'ఎపిగ్రఫీ' అంటారు. తొలి శాసనాలు, రాళ్ళు, స్తంభాలు, రాతి పలకలు, భవనాలు గోడలు, స్మారక చిహ్నాలు మరియు దేవాలయాల మీద చెక్కబడ్డాయి. శాసనాలు విభిన్న సందేశాలను అందించాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలో దొరికిన అశోకుని శాసనాలను మీరు ఉదహరించవచ్చు. అశోకుని శాసనాలను చాలా వరకు ప్రాకృత భాషలో మరియు బ్రాహ్మి లిపిలో రాశారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్లో దొరికిన అతని శాసనాలలో ఒకటి 'ఖరోష్టి' లో రాశారు. దీనిని గ్రీకు మరియు అరామిక్ భాషలో రాశారు. మీరు వీటి బొమ్మలను పాఠ్యపుస్తకాలు, ఇతర దృశ్యాలు, ఇ – రిసోర్స్ మొదలైన వాటి ద్వారా చూపించవచ్చు.

కాబట్టి మన చారిత్రక గతం, దాని వైవిధ్యాలు, ప్రత్యేకతలు మన సంస్కృతి వారసత్వ మూలాలు ముఖ్యమైన వనరులు. పురావస్తు అవశేషాలు కళాఖండాల రూపాలు, వస్తువులు మరియు భవన రూపాలు పురావస్తు పరిశోధనలో సమాచారం అంశాలకు జోడిస్తుంది. ఆది మానవులు, స్థూపాలు, పెయింటింగ్స్‌ను మీరు పిల్లలకు చూపించవచ్చు.

పిల్లలకు కింది కృత్యాలను ఇస్తూ వారి ఆలోచనలను ద్విభాషా పద్ధతిలో రాయడాన్ని ప్రోత్సహించవచ్చు.

- ప్రాజెక్ట్ కోసం ఒక అంశాన్ని / ఇతి వృత్తాన్ని గుర్తించండి.
- మూలాలను అన్వేషించండి, అవి స్థానికంగా లభిస్తాయో లేదో తెలుసుకోండి.
- వాటిని వర్గీకరించి అవి ఏ కాలానికి చెందినవో చెప్పండి.
- మీ పొరుగున ఉన్నవారు లేక కుటుంబంలో లేక సమాజంలో జీవించి ఉన్న క్విట్ ఇండియా ఉద్యమం లేదా విభజన కాలం నాటి వారిని గుర్తించి వారి అనుభవాలను మౌఖికంగా సేకరించవచ్చును.

బోధనాభ్యసనలో అందరూ భాగస్వాములయ్యేలా, మూలాలను వనరులుగా ఉపయోగిస్తూ మీరు తరగతి గది బోధనను ఆసక్తికరంగా మార్చవచ్చు. ప్రతి కృత్యం పూర్తయిన తరువాత ప్రశ్నలు అడగడం ద్వారా వారితో నిరంతరం సంభాషిచడం ద్వారా వారి సందేహాలను వ్యక్తపరచుటకు ప్రోత్సహించాలి. అవసరమైతే మరికొంత సమాచారం



SCERT TELANGANA

వారికి ఇవ్వాలి. ఆసక్తి లేని వారిని, ధిక్కరించే వారిని మరియు తరగతిని డిస్టర్బ్ చేసేవారిని గుర్తించాలి. సమూహ మరియు సహకార అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పటాలు, విజువల్స్, మోడల్స్ వంటి బోధనా పరికరాల ఉపయోగం గురించి ఆలోచించాలి. ఇది అభ్యాసకులకు మూలాలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. మన చారిత్రక నేపథ్యం అర్థం చేసుకోవడంలో ఉపయోగపడుతుంది.

ప్రాజెక్ట్ వర్క్, వ్యాస మరియు చిన్న ప్రశ్నల రూపంలో అభ్యాసకుల మదింపు చేయవచ్చు. వారిని వారి మాతృభాషలో సమాధానాలు రాయడాన్ని మీరు ప్రోత్సహించవచ్చు.

## ఇతి వృత్తం: జీవనోపాధులు (Livelihoods)

### పరిచయం :

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రజల జీవనోపాధికి అనేక మార్గాలు ఉన్నాయి. ప్రజల జీవనోపాధికి లభించే అవకాశాలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. వారు చేసే పని, వారు నివసించే ప్రాంతం, ఆ ప్రాంతం యొక్క సంస్కృతి వంటి అనేక అంశాల మీద ఆధారపడి ఉండవచ్చు. కొందరు సంవత్సరమంతా ఆదాయం అందించే చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు మరియు సేవారంగాల వంటి ఆర్థిక వ్యవస్థలో ఉంటారు. మరికొంత మంది సంవత్సరంలో కొంతకాలం మాత్రమే పని ఉండే వ్యవసాయ పనులు ఉదా : నాటడం, కలుపు తీయడం, పంటకోత వంటి వాటిలో నిమగ్నమై ఉంటారు. వివిధ రకాల ఉద్యోగాలలోని వివిధ సమస్యలు, సవాళ్ళు వ్యక్తి వ్యక్తికి మరియు ఒక సమూహానికి మరొక సమూహానికి మారుతూ వుంటాయి.

### అభ్యసనా ఫలితాలు :

- పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు తమ జీవనోపాధిని సంపాదించుకునే వివిధ మార్గాలను గుర్తించండి.
- జీవనోపాధి సంపాదించడానికి ప్రజలకు సమాన అవకాశాలు ఉన్నాయా? లేవా? పరిశీలించండి.
- జీవన పరిస్థితులలోని సారూప్యతలు మరియు వ్యత్యాసాలు మరియు వివిధ ప్రాంతాలలోని ప్రజలు ఎదుర్కొనే సవాళ్ళను వివరించండి.

### సూచించిన బోధనాభ్యసన ప్రక్రియలు :

'జీవనోపాధి అనే ఇతివృత్తం/ బోధనాంశం' గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని పురుషులు, మహిళలు చేపట్టే వివిధ జీవనోపాధి లభ్యతకు కారణమయ్యే అంశాలను అర్థం చేసుకోవడానికి మరియు వివరించడానికి పిల్లలకు తోడ్పడుతుంది. మీరు పిల్లలను మిశ్రమ సమూహాలలో నిమగ్నం చేసి, వారితో జిల్లా మరియు గ్రామాలలోని వివిధ జీవనోపాధి వనరుల గురించి చర్చించవచ్చు. వివిధ రకాల జీవనోపాధికి సంబంధించిన సమస్యలను మరియు సవాళ్ళను పేర్కొనడానికి వారిని మీరు ప్రేరేపించవచ్చు. కేస్‌స్టడీస్, వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుండి పురుషులు మరియు మహిళలు చేపట్టిన వివిధ వృత్తుల గురించి దృశ్య – శ్రవణ మాధ్యమాల ద్వారా పంచుకోవచ్చు. వాటి గురించి పిల్లల అవగాహనలను తెలుసుకోవడానికి చర్చలు నిర్వహించవచ్చు. పురుషులు మరియు మహిళలు చేసే వివిధ రకాల వ్యవసాయ కార్యకలాపాలను పిల్లలకు పరిచయం చేయడానికి మీరు సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించవచ్చు. మీ పాఠశాల పట్టణంలో ఉంటే విద్యార్థులను నిర్మాణ స్థలాలకు, కర్మాగారాలకు, ఆఫీస్‌లకు లేదా మార్కెట్ ప్రదేశాలకు తీసుకెళ్ళవచ్చు.

SCERT TELANGANA

పైన పేర్కొన్న విధానాలతో పాటు వివిధ వృత్తుల గురించి సర్వే పద్ధతి, రోల్‌ప్లే కూడా నిర్వహించవచ్చు. పాఠశాలల్లో ప్రదర్శనలను నిర్వహించవచ్చు. ఇతివృత్తంను బోధించేటపుడు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన విభిన్న ఉత్పత్తులను ప్రదర్శించడం గురించి ఆలోచించవచ్చు.

### మిశ్రమ సమ వయస్కుల బృందాలతో నిర్వహించాల్సిన కృత్యాలు (Activities to be done with mixed peer groups) :

వివిధ కృత్యాధారిత చర్యలను బోధనా వ్యూహంలో ఉపయోగించవచ్చు. మొదటగా విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య జరిగే చర్చ విద్యార్థుల తల్లిదండ్రులు చేసే పని స్వభావం, వాళ్ల వృత్తికి సంబంధించిన వివిధ కార్యకలాపాలు, వాళ్లు సంపాదించిన డబ్బుతో వారు ఏమి చేస్తారో మరియు సంపాదించిన డబ్బును, ఎలా ఖర్చు చేస్తారో అనే వాటి చుట్టూ తిరుగుతూ ఉంటుంది. పరస్పర చర్చల ఆధారంగా ఉపాధ్యాయుడు విద్యార్థులకు జీవనోపాధి అనేది ప్రజలు ఆహారం కోసం చెల్లించాల్సిన డబ్బు, జీవించడానికి కావాల్సిన ఒక స్థలం, దుస్తులు మొదలైన వాటిని సంపాదించే మార్గం అని ఉపాధ్యాయుడు విద్యార్థులకు వివరించవచ్చు. దీని అర్థం జీవనోపాధి గురించి జరిగిన ఏదైనా చర్చలో ప్రజల యొక్క ముఖ్యమైన అవసరాలు తీర్చుకునే మార్గాలైనటువంటి వివిధ వృత్తులు లేదా ఉద్యోగాల వివరాలు ఉంటాయి.

అభ్యాసకుడికి వివిధ వృత్తులను గుర్తించడంలో సహాయపడటానికి, మూడు కృత్యాలను సూచించారు.

1) ఉపాధ్యాయుడు ముద్రణ లేదా చేతితో గీసిన దృశ్యాలను పాఠ్యపుస్తకంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న వాటితో అనుబంధంగా చేయవచ్చు.

2) వివిధ వృత్తులలో నిమగ్నమై ఉన్న వ్యక్తుల బొమ్మలను వేయమని పిల్లలను ప్రోత్సహించవచ్చు.

3) పిల్లలను రకరకాల ప్రశ్నలు అడిగి ఒక లఘు సర్వే చేయుటకు దిశా నిర్దేశం చేయవచ్చు.

### కృత్యం – 1 :

ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకంలోని భావాలను (బొమ్మలు) రకరకాల వృత్తులలో ఉన్న వ్యక్తుల చిత్రాలతో అనుబంధం చేసి విద్యార్థులకు చూపించి వాటిని బోర్డుమీద పెడితే విద్యార్థులు సూచన కోసం సులువుగా ఉంటుంది. పాఠాలలో జీవనోపాధి గురించి ప్రస్తావించేటప్పుడు వార్తాపత్రికల సహాయం కూడా తీసుకోవచ్చు. విభిన్న సామర్థ్యం ఉన్న అభ్యాసకుల కోసం పోలిన విషయాన్ని ఆడియో విజువల్స్ చేర్చవచ్చు. ఈ కింది అభ్యాసం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో అభ్యాసకులు చేయవచ్చు.

1) చిత్రంలో లేదా వీడియోలో ప్రజలు చేసే వివిధ కార్యకలాపాలను లేదా పనులను గురించి రాయండి లేదా వివరించండి.

2) ఏ పనులు వ్యవసాయానికి సంబంధించినవో లేదా సంబంధం లేనివో గుర్తించండి.

3) మీ పాఠశాల / ఇంటి సమీపంలో మీరు చూసే వివిధ వృత్తుల పేర్లను వివిధ భాషలలో కనుగొనండి.



SCERT TELANGANA

| వ్యవసాయ సంబంధిత పనులు | వ్యవసాయంతో సంబంధం లేని పనులు | పురుషులు/ స్త్రీలు/ ఇద్దరూ | గ్రామీణ/ పట్టణ | నగదు చెల్లించేవి/ చెల్లించనివి |
|---|---|---|---|---|
| | | | | |

విజువల్స్, ఆడియోలు, వీడియోలు మరియు ఆడియో విజువల్స్ గుర్తింపు, వర్గీకరణలు, రచన, కమ్యూనికేషన్, నైపుణ్యాల వంటి విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడుతుంది. ఇది భాషా వైవిధ్యాన్ని గుర్తించడానికి మరియు వివిధ భాషలను అన్వేషించడానికి వారిని ప్రోత్సహించడానికి అభ్యాసకులకు సహాయపడుతుంది. ఒకే వృత్తికి వివిధ భాషలలో వివిధ పేర్లు ఉండవచ్చు. ఉదాహరణకు లేబర్ కాంట్రాక్టర్ / థెఖేదార్ / మేసన్ / మేస్త్రీ / దినసరి కూలీ / కూలీ, మజ్దూర్ మొదలైనవి. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆ పేర్లను వివిధ భాషలలో తెలుపడానికి, తరగతిలో చార్టు మీద రాసి ప్రదర్శించడానికి సహాయపడతారు. వివిధ మాతృ భాషలు మాట్లాడే విద్యార్థులు ఈ చార్టును విస్తరించగలరు. ఈ అభ్యాసం భాషా వైవిధ్యం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుంది.

జీవనోపాధి అవకాశాల వర్గీకరణకు విస్తృత మార్గాలు ఉన్నాయని గమనించాలి. పైన వివరించిన విధంగా మాత్రమే ప్రజలు నిమగ్నమై ఉన్నారని చెప్పడానికి ఎటువంటి సరిహద్దు లేదు. మొదటిసారిగా చిన్న పిల్లలకు మేము వివిధ ప్రాంతాల ప్రజల ఉపాధి వివరాలను పరిచయం చేస్తున్నాం. కాబట్టి కొంత సరళీకరణ అవసరం.

సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వృత్తుల గురించి చర్చలద్వారా దీనిని అనుసరించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర ఉద్యోగాల్లో ప్రధానంగా పరిశ్రమలు / కర్మాగారాలలో మరియు సేవారంగ ఉద్యోగాలలో నిమగ్నమై ఉంటారు. సోషల్ అండ్ పొలిటికల్ లైఫ్ – 1 అనే పాఠ్యపుస్తకంలో రెండు అధ్యాయాలు మొత్తం దేశంలోని ఉపాధి దృష్టాంతాల గురించి 'పక్షుల కంటి చూపులా' ఉపయోగపడుతుంది.

**కృత్యం – 2 :**

విద్యార్థులు తమ తరగతి గది నుండి జతగా బయటికి రావచ్చు, (విభిన్న సామర్థ్యాలు ఉన్న విద్యార్థులు ఈ విధంగా పాల్గొనవచ్చును మరియు చేరవచ్చును) పాఠశాల వెలుపల, చుట్టు పక్కల గమనించి, వివిధ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తులను డ్రాయింగ్ మరియు వర్ణనలతో తెలుపవచ్చు. ఈ డ్రాయింగ్‌లను తరగతి గది నోటీసు బోర్డులో వివిధ వర్గీకరణల కింద అతికించవచ్చు. ఈ కార్యాచరణ అభ్యాసకులకు గుర్తింపు, వర్గీకరణ మరియు పరిశీలన యొక్క నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుంది.

"గ్రామీణ ప్రాంతాల్లో జీవితం"తో వ్యవహరించే అధ్యాయం ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు / కాస్మోపాలిటిన్ నగరాల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా అర్థం కాకపోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పిల్లలకు వస్త్ర కర్మాగారం లేదా రెడీమేడ్ టెక్స్‌టైల్ షాపులు, మల్టీస్టోర్ షాపింగ్ కాంప్లెక్స్‌లు అంటే ఏమిటి? అని ఊహించుకోవడం కూడా కష్టమే. రెండు పరిస్థితులలో, ఉపాధ్యాయుడు విద్యార్థులకు సందర్భోచితంగా అవగాహన కల్పించడానికి

సహాయపడుతుంది. ఈ సమస్యను ఒక విధంగా పరిష్కరించడానికి వ్యవసాయం, చేపల మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లలో ప్రజల కొనుగోలు మరియు అమ్మకం మరియు వస్త్ర పరిశ్రమల చేసే పనిని గురించి ఉన్న వీడియోలు, సినిమా క్లిప్పులు చూపించాలి.

**కృత్యం - 3 :**

పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన కథన పద్ధతి వారిని చురుకుగా భాగస్వాములను చేస్తుంది. ఇది సర్వే పద్ధతి, చిన్న నోటు ఆధారిత సర్వే పద్ధతి వంటి అదనపు బోధన పద్ధతుల ద్వారా బలోపేతం అవుతుంది.

వివిధ ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులను కలువమని విద్యార్థులను కోరవచ్చు. చాలా మంది పిల్లల తల్లిదండ్రులు ఈ ఉద్యోగాలు చేస్తూ ఉండవచ్చు. విద్యార్థులను తల్లిదండ్రులు చేసే పని స్వభావాన్ని సేకరించమని ప్రోత్సహించవచ్చు లేదా ఉపాధ్యాయుడు ఈ కింది వివరాలు సేకరించడానికి విద్యార్థులకు మార్గనిర్దేశం చేయవచ్చు.

1. లింగం
2. వృత్తి
3. వృత్తిలో ఉన్నటువంటి కార్యకలాపాలు ఏమిటి?
4. ఏ సమయంలో వాళ్ళు ఇంటి నుండి బయటకు వెళ్తారు మరియు తిరిగి వస్తారు?
5. వారు పని చేసే స్థలానికి ఎలా చేరుకుంటారు?
6. వారికి ఒక రోజుకు లేదా వారానికి / నెలకు ఎంత చెల్లిస్తారు?
7. వారికి క్రమం తప్పకుండా ఉద్యోగాలు వస్తాయా? ఏ నెలలో వారికి క్రమం తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది? అది ఎందుకు రెగ్యులర్ కాదు?
8. పని నుండి వచ్చే ఆదాయం కుటుంబానికి సరిపోతుందా/ సరిపోదా?

పై ప్రశ్నకు సమాధానం సరిపోదు అయితే సంపాదించడానికీ ఏ ప్రత్యామ్నాయ మార్గాలు చేపడతారు? (జాబితాకు మరిన్ని చేర్చవచ్చు)

ఈ కృత్యం ద్వారా విభిన్న వృత్తులలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు మరియు సవాళ్ళు తెర పైకి వస్తాయి. సర్వే ఆధారంగా ఉపాధ్యాయుడు ప్రజలు జీవితంలో ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలు మరియు సవాళ్ళను విద్యార్థులతో చర్చించవచ్చు. ఉపాధ్యాయుడు కూడా వాటిని విద్యార్థుల దృష్టికి తేవచ్చు.

కృత్యం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత లేదా ఏదైనా వాణిజ్య ప్రదర్శన ద్వారా అభ్యాసకుల మరియు శ్రమ పట్ల గౌరవాన్ని పెంపొందించడం.

- లింగ ఆధారిత పనిలో / కృత్యాలలో విభజన లేదు.
- వృత్తులలో వైవిధ్యం
- వివిధ వృత్తులలో వారు గమనించిన తేడాలు మరియు సారూప్యతలు
- పురుషులకు మరియు స్త్రీలకు చెల్లించే వేతనాలలో తేడాలు.

SCERT TELANGANA

ఈ మూడు కృత్యాలు నిర్వహించిన తరువాత విద్యార్థులు సేకరించిన ఉద్యోగ వివరాలను ఈ కింది పట్టిక ద్వారా అందించవచ్చును.

| రంగం | వృత్తి పేరు (విద్యార్థులు విజువల్స్‌లో చూపిన విధంగా/ చేతితో గీసిన వాటిని/ మినీ సర్వే) |
|---|---|
| **పారిశ్రామిక వర్గీకరణ** | |
| 1. వ్యవసాయం మరియు ఇతర అనుబంధ కార్యకలాపాలు | |
| 2. పరిశ్రమ | |
| 3. సేవారంగం | |
| **వృత్తి వర్గీకరణ** | |
| **గ్రామీణ ప్రాంతాలు:** | |
| 1. వ్యవసాయ కార్మికులు | |
| 2. రైతులు | |
| 3. వ్యవసాయేతర ఉద్యోగాలు | |
| 4. వ్యవసాయేతర రంగంలోని స్వయం ఉపాధి | |
| 5. వ్యవసాయేతర ఉద్యోగాలు చేసే కార్మికులు | |
| **పట్టణ ప్రాంతాలు:** | |
| 1. స్వయం ఉపాధి / ఉద్యోగస్తులు | |
| 2. రెగ్యులర్ జీతం తీసుకొనే ఉద్యోగస్తులు | |
| 3. సాధారణ వేతన కార్మికులు | |

ఉపాధ్యాయుడు చర్చలో సాధారణ సమస్యలను అనుసంధానం చేయవచ్చు.

- పరిసరాల్లో కూలీలుగా నిమగ్నమైన పిల్లలు ఎవరైనా ఉంటే, తరగతి గదిలో, పిల్లలు బాల కార్మికులుగా పని చేయడం గురించి పిల్లలతో చర్చించి వారి అభిప్రాయాలను తీసుకొనవచ్చు. దీనికి సంబంధించిన ప్రభుత్వవిధానాలను కూడా హైలెట్ చేయవచ్చు.
- సాధారణంగా పురుషులు ఎలాంటి వృత్తులలో నిమగ్నమై ఉంటారు? మహిళలు ఎలాంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటారు? అనే దాని గురించి చర్చ.
- కొంతమంది రైతులు పెద్ద మొత్తంలో భూమిని, మరి కొంతమంది రైతులు తక్కువ భూమిని ఎందుకు కలిగి ఉంటారు? అలాగే పట్టణాలలో కొంతమంది సొంత ఇళ్ళు కలిగి ఉంటారు. చాలా మంది అద్దె ఇళ్ళల్లో ఉంటారు. కొన్ని కుటుంబాలు చాలా స్థిరచర ఆస్తులను కలిగి ఉంటాయి. మరికొన్ని కుటుంబాలకు కొద్ది మొత్తంలో ఆస్తులుంటాయి. అలాంటి వాటిపై ఉపాధ్యాయుడు ప్రశ్నలు వేయవచ్చు. వివరాలలోకి వెళ్ళవలసిన అవసరం లేదు. వీటిని గమనించే అవకాశం మనం పిల్లలకు కల్పించవచ్చు.

SCERT TELANGANA

- ఉపాధ్యాయుడు విద్యార్థులను కొన్ని దుకాణాల నుండి దాని పరిమాణం, ఆ దుకాణంలో విక్రయించే వస్తువులు వివిధ దుకాణాలలో ఉన్న ధరల స్థాయిలను సేకరించమన్నారు. కొందరు తమ వస్తువులను / షాపుల్లో ఎందుకు అమ్ముతున్నారు? కొంతమంది తమ వస్తువులను రోడ్లపై ఎందుకు అమ్ముతున్నారు? అనే ప్రశ్నలు అడగవచ్చు. పిల్లల తల్లిదండ్రులు ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి వలస వచ్చారా? వారు ఎందుకు వలస వచ్చారు? వారి తాతలు ఏమి చేసారు? ప్రస్తుత నివాస స్థలానికి వలస వెళ్ళడం ద్వారా ఏదైన పెద్ద ప్రయోజనం ఉందా? అలాంటివి పిల్లలు వారి తల్లిదండ్రులతో మాట్లాడే విధంగా ప్రోత్సహించవచ్చు.

## అభ్యాసాలలోని ప్రశ్నలు మరియు వాటి ఉద్దేశాలు :

ఉపాధ్యాయుడు జీవనోపాధి యూనిట్ బోధించిన తరువాత వృత్తులు, వేతనాలు, లాభం, రుణం, మార్కెట్, భూమి, వస్తువుల ఉత్పత్తి, సీజను / కాలాలు / వాతావరణం, అప్పు (రుణాలు) తీసుకోవడం, వ్యవసాయం, పరిశ్రమ, కాల్ సెంటర్, రవాణా మరియు వలస వంటి పదాలను విద్యార్థులు అర్థం చేసుకున్నారో లేదో తెలుసుకోవడానికి 'నిర్మాణాత్మక మదింపు నిర్వహించవచ్చు.

ఇతి వృత్తం / అంశం గురించి కృత్య నిర్వహణ పూర్తయిన తరువాత మాడ్యూల్‌లో స్పష్టంగా సూచించని అభ్యసన ఫలితాలను విద్యార్థులు బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొనడం ద్వారా గ్రహించారని మీరు గమనించవచ్చు. అభ్యాసకులు మాటలు/ పదాలు, విజువల్స్ ద్వారా వ్యక్తీకరణ చేస్తారు. వారు పాఠశాల కార్యకలాపాలలో భాగంగా వారు తోటి వారితో, పొరుగు వారితో మరియు సమాజ సభ్యులతో మాట్లాడుతూ భావప్రసార నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకుంటారు.

### స్వీయ మదింపు విధానం

| నేను చేయగలను | కొంత వరకు | బాగుంది | చాలా బాగుంది | అద్భుతంగాఉంది |
|---|---|---|---|---|
| మాడ్యూల్, ఉదాహరణలను ఉపయోగించగలను. మరికొన్నింటిని జోడించగలను. | | | | |
| సాంఘిక శాస్త్రాల యొక్క విభిన్న పరిధులను అనుసంధానం చేయగలను. | | | | |
| సూచించిన కార్యకలాపాలను నిర్వహించగలను. | | | | |
| అభ్యాసకుల భాషలోకి దీనిని అనువదించగలను. | | | | |
| బోధనా – అభ్యసన సామాగ్రిని ఆడియో / వీడియో మరియు ఇంకా ఇలాంటివి తయారు చేయగలను. | | | | |



SCERT TELANGANA

## REFERENCES

*Learning Outcomes at the Elementary Stage.* (2017). NCERT, New Delhi

*Manual for In-Service Education of Teachers and Teacher Educators of Social Sciences.* Upper Primary and Secondary Stage. (2017-18). Department of Education in Social Sciences, NCERT, New Delhi

*Our Pasts – I : Textbook in History for Class VI.* (2017). NCERT, New Delhi

*Our Pasts – II : Textbook in History for Class VII.* (2019). NCERT, New Delhi

*Social and Political Life – I : Textbook for Class VI.* (2015). NCERT, New Delhi

Syllabus for Classes at the Elementary Level. *National Curriculum Framework-* 2005. Vol-I, (2006). NCERT, New Delhi

*The Earth Our Habitat, Geography Textbook for Class VI.* (2006). NCERT, New Delhi

## నమూనా కృత్యం : మాక్ పార్లమెంటు / అసెంబ్లీ నిర్వహణ కృత్యం

- Right side to the speaker – Ruling party group
- Left Side to the speaker – Opposition party group






- మొదటి వరుస సీట్లు ముఖ్యమైన నాయకులకు (సభలో వారి బలానికి అనుగుణంగా సంఖ్య ఉంటుంది).
- ఎడమ వైపు పక్క ఉన్న మొదటి వరుసలో మొదటి సీటు డిప్యూటి స్పీకర్ కోసం

## పరిచయం :

మాక్ పార్లమెంట్‌ను లేదా అసెంబ్లీని తరచుగా నిర్వహించడం వల్ల సామాజిక శాస్త్రాలను నేర్చుకోవడంలో సహాయకారిగా ఉంటుంది. ఇది సామాజిక శాస్త్రాలకు వాస్తవికతతో పెట్టుబడి వంటిది. అభ్యాసకులు పార్లమెంట్ లేదా శాసనసభ సభ్యుల పాత్రలను పోషిస్తారు. వారి దుస్తులను ఉపయోగించకపోవచ్చు. కాని తరగతి యొక్క సీటింగ్ ఏర్పాట్లు సాధ్యమైనంత వరకు సెషన్లకు దగ్గరగా ఏర్పాటు చేసుకోవచ్చు. అటువంటి పార్లమెంటులకు సన్నాహకంగా, పార్లమెంటులో పాల్గొనే వివిధ వ్యక్తులకు కావలసిన ప్రకటనలు / ప్రసంగాలను తయారు చేసే బాధ్యతను అభ్యాసకుల సమూహాలకు అప్పగించాలి. సమూహాల విభజనకు మరియు వారికి పాత్రలు కేటాయించడానికి ఒక తరగతి పీరియడ్ కేటాయించాలి. ప్రదర్శనకు ఒక పీరియడ్‌ను కేటాయించాలి. ప్రదర్శన తరువాత మరో తరగతి పీరియడ్‌లో ఇలాంటి సెషన్స్ నిర్వహించడం వల్ల వచ్చే అభ్యసనను లెక్కించడానికి నిర్దిష్ట ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టాలి.

SCERT TELANGANA

ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో మాక్ పార్లమెంట్‌ను నిర్వహించే యువ అభ్యాసకులకు వివిధ సమకాలీన సమస్యలు మరియు ఆందోళనల గురించి వారి అభిప్రాయాలను తెలియజేయడానికి అవకాశం ఇవ్వవచ్చు. అభ్యాసకులు గ్రూపుగా కలిసి చర్చించవచ్చు. ఈ అభ్యాసం అభ్యాసకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి వారి నిర్ణయాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, ఇతరుల అభిప్రాయల పట్ల సహకారం మరియు గౌరవాన్ని పెంపొందించడానికి మరియు జట్టు పనిని ప్రోత్సహిస్తుంది.

## మాక్ పార్లమెంట్ అంటే ఏమిటి?

మాక్ పార్లమెంట్ అనేది శాసనసభ మరియు పార్లమెంటరీ కార్యకలాపాల ఆహ్లాదకర అనుకరణ. భారత పార్లమెంట్ వ్యవస్థ యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క పార్లమెంట్, వెస్ట్ మినిస్టర్ పార్లమెంటరీ వ్యవస్థకు ప్రతీక / మాదిరి ప్రతి రూపం.

చరిత్ర, భౌగోళిక, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ జీవితంలోని కొన్ని సమస్యలను అర్థం చేసుకోవడానికి మరియు వివరించడానికి ఈ కృత్యం ఒక విద్యా సాధనం. సామాజిక అభివృద్ధి కోసం సమాజ కార్యకలాపాలను ప్రోత్సహించడానికి కూడా ఈ సాధనాన్ని ఉపయోగించవచ్చు.

## లోక్‌సభ గురించి సాధారణ సమాచారం :

లోక్‌సభ హాలులో 550 మంది సభ్యులు కూర్చోవడానికి కావలసిన సీట్ల వసతి ఉంటుంది. ఈ సీట్లు ఆరు బ్లాకుల్లో ప్రతి బ్లాకుకి 11 వరసలుగా ఏర్పాటు చేసి ఉంటాయి. స్పీకర్ కుర్చీకి కుడి ప్రక్క బ్లాకు – 1 మరియు ఎడమచేతి వైపున ఉన్న బ్లాక్ నెం 6లో 97 సీట్లు ఉంటాయి. మిగతా నాలుగు బ్లాకులలోని ప్రతి బ్లాకులో 89 సీట్లు ఉంటాయి. లోక్‌సభలోని ప్రతి సభ్యునికి ఒక సీటును కేటాయిస్తారు. స్పీకర్ కుర్చీకి కుడి వైపున ఉన్న సీట్లను అధికార పార్టీ / సమూహం సభ్యులకు మరియు ఎడమవైపున ఉన్నవాటిని ప్రతిపక్ష పార్టీ/ సమూహం సభ్యులకు కేటాయిస్తారు. డిప్యూటీ స్పీకరు ఎడమవైపున ఉన్న మొదటి వరుసలోని ముందు సీటును ఆక్రమిస్తారు. పార్టీ బలం ప్రకారం లేదా చాలా సీనియర్ లేదా ప్రముఖ సభ్యుల విషయంలో స్వతంత్ర్య సభ్యుడిగా ఉన్నప్పటికీ పార్టీ బలం ప్రకారం లేదా స్పీకర్ యొక్క అభీష్టానుసారం సీట్లు కేటాయిస్తారు.

## ముఖ్యమైన నిబంధనలు : ఆలోచించండి మరియు ప్రతిస్పందించండి :

లోక్‌సభ (దీనిని హౌస్ ఆఫ్ ది పీపుల్ అని పార్లమెంటు దిగువ సభ అని కూడా పిలుస్తారు). లోక్‌సభ సభ్యులను తమ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించడానికి వయోజన సార్వత్రిక ఓటు హక్కుద్వారా ఎన్నుకుంటారు. లోక్‌సభ సార్వత్రిక ఎన్నిక తరువాత ఏర్పడి ఐదేళ్ళపాటు పనిచేస్తుంది లేదా మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి రద్దు చేసే వరకు ఉంటుంది. స్పీకర్ – భారతదేశంలో స్పీకర్ లోక్‌సభ సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు.

**లోక్‌సభ నాయకుడు –** ప్రధాన మంత్రి లోక్‌సభ సభ్యుడైనట్లయితే లోక్‌సభకు దిగువ సభకు నాయకత్వం వహిస్తాడు. ఒక వేళ అతను దిగువ సభ సభ్యుడు కాకపోతే ఆయన మరో మంత్రిని సభానాయకుడిగా నామినేట్ చేయవచ్చు.

ప్రతిపక్ష నాయకుడు భారతపార్లమెంటులోని ఎగువ మరియు దిగువ సభలలో అధికారిక ప్రతిపక్షానికి నాయకత్వం వహించే సభ్యుడు. లోక్‌సభలో 55 సీట్లు అనగా (10%) సీట్లు సాధించిన పార్టీ నాయకుడికి అధికారిక ప్రతిపక్ష హోదా ఇస్తారు.

**ప్రశ్న సమయం –** లోక్‌సభ సమావేశ సమయంలో ప్రతి రోజు సమావేశమైన మొదటి గంటలో 'ప్రశ్న సమయం' సభ్యులు పరిపాలన మరియు ప్రభుత్వ విధానం యొక్క వివిధ అంశాల గురించి మంత్రులను ప్రశ్నలు అడుగవచ్చు. తమకు సంబంధించిన శాఖకు చెందిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే బాధ్యత ప్రతి మంత్రికి ఉంటుంది. తన విభాగం యొక్క పనులకు లేదా లోపాలకు ఇంకా ఏమైనప్పటికీ లేచి నిలబడి సమాధానమివ్వాలి.

**జీరో అవర్ –** ప్రశ్నా సమయం తరువాత వెంటనే అనుసరించే సమయాన్ని "జీరో అవర్" అని పిలుస్తారు. ఎందుకంటే ఇది మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ జీరో అవర్‌లో స్పీకరకు ముందస్తు నోటీసిచ్చి సభ్యులు ప్రాముఖ్యత గల సమస్యలను లేవనెత్తవచ్చు.

### సమస్య – 1 :

### *విషయం : సాంస్కృతిక వారసత్వం పై అవగాహన*

### *ప్రతిపక్ష నాయకుడు : ప్రశ్న*

మన చారిత్రక కట్టడాలు / భవనాలు నాశనమవుతున్నాయని ప్రభుత్వానికి తెలుసా?

కఠినమైన చట్టాలు కలిగి ఉంటే ఉద్దేశపూర్వకంగా మరియు అనుకోకుండా జరిగే విధ్వంసం, నిర్లక్ష్యం మొదలైనటువంటి సమస్యలను పరిష్కరించవచ్చు. ప్రజలలో మన దేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం గురించి అవగాహన తీసుకురావడానికి ఏమి చేయాలి?

### *మంత్రి : సమాధానం*

ఈ రోజు మన చారిత్రక వనరులకు హాని కలిగి ఉన్నదని మనకు తెలుసు. ఈ హాని చారిత్రాత్మక ప్రదేశాలు మరియు స్మారక చిహ్నాలు / భవనాల గోడలను ఉద్దేశపూర్వకంగా విధ్వంసం చేయడం నుండి సాధారణ పిచ్చిగీతల వరకు అనేక రకాలుగా ఉన్నాయి. మన గొప్ప వారసత్వ విలువల గురించి మన దేశంలో చాలా మందికి తెలియదు.

ఈ విషయంలో మనకు ఇప్పటికీ చాలా చట్టాలు ఉన్నాయి. ఒక పండితుడు సరిగ్గా ఎత్తి చూపినట్లుగా, "భౌతిక వారసత్వాన్ని దుర్వినియోగం చేయడం వంటివి ఆపడం, చట్టాల ద్వారా ఎప్పటికీ పూర్తిగా సాధ్యపడదు. కానీ విద్య ద్వారా సాధారణ ప్రజలలో అవగాహన పెంచడం వల్ల మాత్రమే సాధ్యపడుతుంది. ఈ రోజు ప్రజలను అత్యంత ప్రభావితం చేసే శక్తులలో ఒకటి వారి పిల్లలు, వారే రేపటి సాధారణ ప్రజలు. ఈ వనరుల గురించి పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా సమాచారం తెలిసిన ప్రజలను సృష్టించడమే కాకుండా, తల్లిదండ్రులకు మరియు సంరక్షకులకు పరోక్షంగా అవగాహన కల్పించవచ్చు. తద్వారా దోపిడీ, విధ్వంసాన్ని తగ్గించి దానిని రక్షించడానికి ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. మన పాఠ్యపుస్తకాల్లో వివిధ చారిత్రక కట్టడాల గురించి పిల్లలకు బోధిస్తారు



SCERT TELANGANA

కొన్ని సార్లు వారిని క్షేత్ర సందర్శనల కోసం కూడా తీసుకువెళతారు. వారసత్వ వారోత్సవాలను నిర్వహిస్తూ పై విషయం గురించి మేము కొంత పని చేశాం. కానీ అంతకు మించి విద్యాపరంగా అవగాహన కల్పించడంలో మరియు యువతరానికి మన గొప్ప వారసత్వంతో అధికారం ఇవ్వడంలో మేము విజయవంతంకాలేదు. ఎఎస్ఐ మరియు వివిధ మ్యూజియంలు మన వారసత్వం పట్ల విద్యార్థులకు అవగాహన మరియు సునిశితంగా ఉండటానికి కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ కొద్దిపాటి ప్రయత్నాలు విద్యార్థి లోకం మన సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకోవటానికి, దాని నిర్వహణకు, సున్నితంగా వాటి బాగోగులు చూడటానికి, ప్రభుత్వ మ్యూజియంలు, విద్యా సంస్థలు మరియు పౌరుల సమూహాలు ఆ అంశం గురించి కలిసి రావాలి. ఎందుకంటే ఇటువంటి ప్రయత్నాలు అవగాహన కల్పించ / సృష్టించ లేకపోతున్నాయి. వారసత్వ విద్యను ప్రోత్సహించడానికి భాగస్వాములందరూ సన్నిహిత సహకారంతో చురుకుగా పని చేయవలసిన అవసరం ఉంది. వారసత్వ విద్య పిల్లల అభ్యాస ప్రక్రియలో ఒక భాగంగా ఉండాలి. ఈ విధంగా ఇది విద్యార్థులకు చరిత్ర మరియు సమాజాన్ని అర్థం చేసుకోవడంలో సహాయ పడటమే కాకుండా గౌరవ విలువలను పెంపొందించడానికి మరియు భావితరాల కోసం మన వారసత్వాన్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడుతుంది.

### సమస్య- 2 :

***విషయం : అటవీ ప్రాంతం కొరకు ఆందోళన***

***ప్రతి పక్ష నాయకుడు :***

భారతదేశంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం ఏదైనా చొరవ తీసుకుందా?

అలా అయితే ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేసింది?

***మంత్రి : సమాధానం (పర్యావరణ మంత్రిత్వశాఖ, అటవీ మరియు వాతావరణ మార్పులు)***

ఎ) మరియు బి) భారతదేశంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి, జాతీయ అటవీకరణ కార్యక్రమం వంటి వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలైనటువంటి (National afforestation Programme (NAP) & Green India Mission (GIM)) అటవీకరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ పథకాలను పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. భారతదేశం యొక్క అటవీ ప్రాంతాన్ని రక్షించడం, పునరుద్ధరించడం మరియు పెంచడం మరియు వాతావరణ మార్పులపై స్పందించడం /GIM / లక్ష్యం. /NAP/ అనేది ప్రజల భాగస్వామ్యం ద్వారా అటవీకరణ కార్యక్రమం. దీని ఫలితంగా దేశంలో అటవీ చెట్ల విస్తీర్ణం పెరిగింది.

### సమస్య - 3 :

***విషయం : వ్యవసాయం***

***ప్రశ్న :*** ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉందా? అలా అయితే దయచేసి వివరాలు అందించండి.

**ప్రతి సమాధానం :** భారతదేశంలో వ్యవసాయ రంగంలోని వివిధ పంటల ఉత్పత్తి స్థాయి చాలా దేశాల కంటే ముందుంది. వివిధ పంటలలో ఉత్పత్తి స్థాయి పెంచడంలో భారతదేశం గొప్ప పురోగతి సాధించింది, ఇది గత ఐదు దశాబ్దాలలో మూడు రెట్లు పెరిగింది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెరగడం వల్ల మొత్తం ఆహార ధాన్యం ఉత్పత్తి 275.68 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇది రైతులకు శ్రేయస్సును అందించడమేకాక, మన దేశానికి ఆహారం మరియు పోషక భద్రతను కూడా కల్పించింది.

**ప్రశ్న :** మహిళా రైతులకు గుర్తింపు కార్డులు అందించే ప్రతిపాదన ఏమైనా ఉందా, తద్వారా వారిని స్వతంత్ర

రైతులుగా గుర్తించవచ్చా? అలా అయితే దయచేసి వివరాలను అందించండి.

**ప్రతి సమాధానం :** మహిళా రైతులను ఇప్పటికే అంటే 2011 భారత గణనల ప్రకారం (రైతులుగా) సాగుదారులుగా గుర్తించింది. మహిళా రైతులకు ప్రత్యేకమైన గుర్తింపుకార్డులు అందించే ఎటువంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు. అభ్యాసకులను పాలకపక్షం మరియు ప్రతిపక్ష పార్టీలుగా, విడదీసి ఆ తరువాత ప్రతిపక్ష పార్టీ వారిని ప్రశ్నలను లేవనెత్తమని చెప్పడం వాటికి పాలక పక్షం వారిని సమాధానం ఇవ్వమనడం చేయాలి. ఆ తరువాత అందరు కలిసి చర్చలో పాల్గొనాలి. అప్పుడు ఉపాధ్యాయుడు అభ్యాసకులకు సమస్య మీద ఉన్న జ్ఞానాన్ని, అవగాహనను అభిప్రాయాలను ముందుకు తెచ్చే సామర్థ్యాన్ని వారి మధ్య ఉన్న సహకారాన్ని గమనించి, విశ్లేషణ చేస్తాడు.

## REFERENCES AND OTHER SUGGESTED READINGS (MODULE 1)

### A. Recent NCERT Publications


*Barkhaa:* A Reading Series for All: Digital Version

*Barkhaa:* A Reading Series for All: Print Version

*Education of Minorities - Policies, Programmes and Schemes* - Frequently Asked Questions (Hindi, English and Urdu)

*Educational Rights of Children with Special Needs* - Frequently Asked Questions (under publication)

*Including Children with Autism in Primary Classrooms:* Teacher's Handbook

*Including Children with Special Needs:* Primary Stage (Hindi and English)

*Including Children with Special Needs:* Upper Primary Stage(Hindi and English)

*Inclusion in Education:* A Manual for School Management Committees (under publication )

*Modules for Enhancement of Quality of Education*– A Training Package

*Tactile Map Book:* Upper Primary Stage

## B. Other interesting resources

http://www.unescobkk.org/education/inclusive-education/resources/ilfe-toolkit/ilfe-toolkitin-bangla/ Toolkit UNESCO: getting all children in school and learning

nclusive classroom observation checklist — https://www.bristol.gov.uk/documents/20182/239176/Inclusive+teaching+checklist.pdf/c6e3124e-bb02-4979-8de4-6d31c66dfd53

Inclusive Education - Loreto School, Kolkata — https://www.youtube.com/watch?v=iyKm_QiNlHo

Inclusive Education and Children with Disabilities | UNICEF— https://www.youtube.com/watch?v=rfWhQUz2J70

IInclusive Learning: Everyone's In - Overview — https://www.youtube.com/watch?v=aTXtT05782Y

Summary of the evidence on inclusive education — https://alana.org.br/wp-content/uploads/2016/12 Summary_of_the_evidence_on_inclusive_education.pdf

Video-clip (animation) about the concept of inclusion and inclusive education — https://www.youtube.com/watch?v=MGPDqzhjtj0&t=6s

Video clip about listening to children with disabilities — https://www.youtube.com/watch?v=R-IQaN04PF4

Understanding and responding to children in inclusive classrooms— http://unesdoc.unesco.org/images/0012/001243/124394e.pdf

SCERT TELANGANA